

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు


Voice of the leader

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. కానీ ఎవరివల్లా కాలేదు. ఎందుకంటే నిప్పులా బతికా. తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే ఈ బెదిరింపులు... అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు. అంతిమంగా గెలిచేది ప్రజాస్వామ్యమే....

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


టీడీపీతో కలిసి ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పవన్ దిశానిర్దేశం 4

జగన్ నిర్మాణాలు చివరికి ప్రజల పరమే: అనిత 6

పేద కుటుంబం ఉండటానికి సెంటుస్థలం సరిపోతుందా...: గుమ్మడి సంధ్యారాణి 6


## చంద్రబాబుకు రెండు లీగల్ ములాఖత్‌లకు అనుమతి

### జైలు అధికారులకు ఏసీబీ కోర్టు ఆదేశం

విజయవాడ: ములాఖత్‌ల సంఖ్యను కుదించడంపై చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబుకు జైలులో 2 లీగల్ ములాఖత్‌లు ఇవ్వాలని ఏసీబీ కోర్టు ఆదేశాలిచ్చింది. కాగా అంతకుముందు చంద్రబాబు ములాఖత్‌ల సంఖ్యను జైలు అధికారులు 2 నుంచి ఒకటికి కుదిరించారు. దీంతో అధికారుల నిర్ణయాన్ని చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. వివిధ కోర్టులలో కేసులు ఉండటంతో 3 ములాఖత్‌లు ఇవ్వాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తి 2 ములాఖత్‌లకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాజమహేంద్రవరం జైలు అధికారులకు ఏసీబీ కోర్ట్ ఆదేశాలు పంపించింది.

### ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై విచారణ నవంబర్ 9కి వాయిదా

### చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై

# అంతకుముందే సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై నవంబర్ 9వ తేదీలోగా సుప్రీంకోర్టు తీర్పు రానున్నట్లు స్పష్టమయింది. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ ను శుక్రవారం విచారణకు చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం దానిని నవంబర్ 9వ తేదీకి వాయిదా వేస్తూ, స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై ముందుగా తీర్పు వెలువరిస్తామని... ఆ తర్వాత ఫైబర్ నెట్ కేసు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. దీంతో ఆ లోగానే క్వాష్ పిటిషన్‌పై నిర్ణయం వెలువడుతుందనేది తేలిపోయింది.

అవినీతి నిరోధక సవరణ చట్టం, 2018 లోని సెక్షన్ 17 ఏ ప్రకారం గవర్నర్ ముందస్తు అనుమతి లేకుండా తనపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారని.. ఈ కేసు, అరెస్ట్ చెల్లదని పేర్కొంటూ చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను రాష్ట్ర హై కోర్టు కొట్టేయటంతో ఆయన సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ వేశారు. దీనిపై సుప్రీం కోర్టులో ఇంతకు ముందు నాలుగురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు కొనసాగిన అనంతరం తీర్పు రిజర్వ్‌లో ఉంచుతునట్లు ఈ నెల 17వ తేదీన జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం ప్రకటించింది.

- మిగతా 3లో..



# ఏపీ హేట్స్ జగన్

## నొక్కి వక్కాణించిన అచ్చెన్నాయుడు



- కారణాలు వివరిస్తూ 24 పేజీల పుస్తకం విడుదల
- మీ బిడ్డనంటూ ప్రజలను మోసం చేసేందుకు జగన్ కొత్త పల్లవి
- రెండో ఛాన్స్‌కు నో అంటున్న ప్రజలు
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై కోర్టులు ప్రశ్నించవద్దా?

2

## నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

### కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

అమరావతి, చైతన్యరథం: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, నిర్బంధం నేపథ్యంలో శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం రగనుంది. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తర్వాత మొదటిసారిగా జరుగుతున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశం కావడంతో ప్రాధాన్యత నెలకొంది. చంద్రబాబు రిమాండ్, ఆ తర్వాత పరిస్థితులు, జనసేనతో సమన్వయంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశంఉంది. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడులో పాటు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ అగ్ర నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

## ఉమ్మడి పోరాటం.. సమన్వయంపై చర్చ

### 23న టీడీపీ-జనసేన తొలి జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

3

## తమ్ముడికి జగన్‌రెడ్డి దసరా కానుక..

### ఇష్టమొచ్చినట్టు ఇసుక దోచుకో!

- రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను తమ్ముడికి కట్టబెట్టేందుకు దసరా ధమాకా సేల్‌కు తెరలేపిన సీఎం
- టెండర్ నిబంధనలు మార్చేసి, ప్యాకేజీ బిడ్ సెక్యూరిటీ సొమ్ములో కోత

5,6



ఇసుక దోపిడీని చూస్తూ ఊరుకోబోమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరిక

### చంద్రబాబు విడుదలకై

## భువనేశ్వరి ప్రత్యేక పూజలు



2

చైతన్యరథం

# 'ఏపీ హేట్స్ జగన్'.. నొక్కి వక్కాణించిన అచ్చెన్నాయుడు

- కారణాలు వివరిస్తూ 24 పేజీల పుస్తకం విడుదల
- మీ బిడ్డనంటూ ప్రజలను మోసం చేసేందుకు జగన్ కొత్త పల్లవి
- రెండో ఛాన్స్‌కు నో అంటున్న ప్రజలు
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై కోర్టులు ప్రశ్నించవద్దా?




అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు, రైతుల నుండి ఉద్యోగుల వరకు అన్నివర్గాల ప్రజలు సీఎం జగన్‌రెడ్డిని ద్వేషిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ అసహ్యించుకుంటున్న ఏకైక సీఎం జగన్‌రెడ్డి అని, ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఆయన అన్నారు. జగన్‌రెడ్డి పరిపాలనపై విసిగిపోయి ఉన్న రాష్ట్ర ప్రజలు ఎన్నికలు ఎప్పుడొస్తాయా ఈ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టి బంగాళా ఖాతంలో ఎప్పుడు పడేద్దామా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. గత నాలుగున్నరేళ్ల కాలంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను ఎలా వంచించింది, వారిని ఎలా దోచుకుంది, ఎందుకు ప్రజలందరూ సీఎం జగన్‌రెడ్డిని అసహ్యించుకుంటున్నారో వివరంగా తెలుపుతూ టీడీపీ ముద్రించిన 24 పేజీల ఏపీ హేట్స్ జగన్ అనే పుస్తకాన్ని అచ్చెన్నాయుడు టీడీపీ సీనియర్ నేతలైన కళా వెంకట్రావు, నక్కా ఆనందబాబు, గద్దె రామ్మోహనరావు, బొండా ఉమా మహేశ్వరరావు, వర్ల రామయ్య, జవహర్, పంచుమర్తి అనురాధ, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పట్టాభిరామ్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ " నాలుగున్నరేళ్ల జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు, ప్రజల అంతరంగానికి అక్షర రూపం 'ఏపీ హేట్స్ జగన్' పుస్తకం. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని ప్రాంతులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో 'ఏపీ హేట్స్ జగన్' అని నినదిస్తు న్నారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇలా అన్ని వర్గాలవారు జగన్ రెడ్డి బాధితులే. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడకముందు, రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రజలు భావించారు. కొత్త రాష్ట్రాన్ని చంద్రబాబునాయుడు మాత్రమే గట్టెక్కించగలడని నమ్మి, తెలుగుదేశాన్ని గెలిపించి ఆయన్ని ముఖ్యమంత్రిని చేశారు. అనాడు తనను ప్రజలు తిరస్కరించారన్న అక్కసుతో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాటు టీడీపీ ప్రభుత్వంపై, చంద్రబాబుపై విషప్రచారం చేస్తూనే ఉన్నాడు. 2019 ఎన్నికల సమయంలో ప్రజల్ని హామీలతో, మోసపు వాగ్దానాలతో నమ్మించ డంలో జగన్మోహన్ రెడ్డి విజయం సాధించాడు. ముఖ్యమంత్రి అయినప్పటీ నుంచీ ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్రాన్నిదోపిడీ చేస్తూనే ఉన్నాడు. తన దోపిడీ, అవినీతిని వాస్తవాల తో ప్రజల ముందు ఉంచుతున్నాడని, వారిలో చైతన్యం వస్తే తనకు, తన ప్రభుత్వానికి సమాధి కడతారని భావించే చేయని నేరానికి చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపాడు. జైల్లో ఉన్నా కూడా చంద్రబాబుపై, ఆయన కుటుంబంపై, టీడీపీపై నింద లేస్తూ ప్రజల్ని ఇంకా మోసగించే ప్రయత్నం చేస్తున్నాడు.

## బిడ్డ అంటే నమ్మిన ప్రజల్ని నట్టేట ముంచేవాడా జగన్‌రెడ్డి?

నేను మీ బిడ్డను అంటూ ఈ మధ్య జగన్ కొత్త రాగం ఎత్తుకున్నాడు. బిడ్డ అంటే తల్లిదండ్రుల్ని, ఇతర కుటుంబసభ్యుల్ని, తనను నమ్మిన వారిని బాగా చూసుకోవాలి. కానీ జగన్ ఇప్పటివరకు చేసింది.. చేస్తున్నది అంతా అందుకు పూర్తి విరుద్ధం. బిడ్డ అంటే నమ్మిన వారిని నట్టేట ముంచేవాడా అని ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాం. బిడ్డ అంటే రాష్ట్రానికి తీరని అన్యాయం.. ప్రజలకు తీవ్ర ద్రోహం చేయడమేనా జగన్ రెడ్డి? ఎన్నికలకు ముందు మేనిఫెస్టో తనకు బైబిల్, భగవద్గీత, ఖురాన్‌తో సమానమని చెప్పిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని నెరవేర్చకుండానే అన్నీ చేసేశానని ప్రజల్ని ఏమార్చేప్రయత్నం చేస్తున్నాడు. జగన్‌గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు చాంతాడంత ఉంటే, వాటిలో అమలు చేసినవి చారెడంతే.

2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్.. మద్యపాన నిషేధం.. సీపీఎస్ రద్దు... ప్రత్యేకహోదా.. 25లక్షల ఇళ్లనిర్మాణం.. పోలవరం నిర్మాణం... అమరావతి ఆకాంక్షలు.. ఏమయ్యాయో జగన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి

2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని, ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న హామీ ఏమైందో జగన్‌రెడ్డి యువతకు చెప్పాలి. ప్రత్యేకహోదా వస్తే పరిశ్రమలు వస్తాయి.. యువతకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని, కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి హోదా తెస్తానని చెప్పిన జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో హోదా ఎందుకు తీసుకురాలేదో రాష్ట్రయువతకు సమాధానం చెప్పాలి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏమైందో.. రాష్ట్రంలో ఎక్కడా మద్యం దొరక్కుండా చేస్తాను.. కేవలం ఫైవ్ స్టార్ హోటళ్లకే దాన్ని పరిమితం చేస్తానన్న వాగ్ధానం ఏమైందో ముఖ్యమంత్రి మహిళలకు సమాధానం చెప్పాలి. కల్తీ మద్యాన్ని అధికధరలకు అమ్ముతూ తన ఖజానా నింపుకుంటున్న జగన్ రెడ్డి, మహిళల తాళిబొట్లతో చెలగాటమాడుతూ, పేదల మానప్రాణాలు ఎందుకు బలితీసుకుంటున్నాడో చెప్పాలి. సీ.పీ.ఎస్ రద్దు హామీ ఏమైందో.. ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏలు.. ఎరియర్లు.. ఇతర ప్రయోజనాలు ఏమయ్యాయో ఉద్యోగులకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. సక్రమంగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకురావడమేనా జగన్ బిడ్డ సాధించిన ఘనత? రాష్ట్రానికి ఆయువు పట్టైన పోలవరాన్ని పూర్తిచేస్తానని చెప్పి, చివరకు నాలుగున్నరేళ్లలో 4 శాతం పనులు కూడా ఎందుకు చేయలేదో రాష్ట్ర రైతాం గానికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. అధికారంలోకి వస్తే రాజధాని అమరావతిని నిర్మిస్తానని.. రాజధానిలోనే ఇల్లు కట్టుకుంటున్నానని చెప్పిన వ్యక్తి, చివరకు మూడు రాజధానుల నాటకమాడి రాష్ట్రానికి రాజధాని లేకుండా ఎందుకు చేశాడో ప్రజలకు సమాధానం చెప్పాలి. టీడీపీప్రభుత్వం అమలుచేసిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేసి, ఇసుక దోపిడీతో రూ.40వేల కోట్లు కొట్టేసిన జగన్ రెడ్డి నిర్వాకంతో 40 లక్షలమంది నిర్మాణరంగ కార్మికులు రోడ్డునపడ్డారు. ప్రజలకు ఇసుక అందుబాటులో లేకుండా చేసి, 120కి పైగా కులవృత్తులకు ఉపాధి లేకుండా చేయడమేనా జగన్ రెడ్డి సాధించిన ఘనత? చంద్రబాబు ప్రపంచస్థాయి పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకు వస్తే, తన కమీషన్లు, దోపిడీ కోసం వాటిన జగన్ రెడ్డి రాష్ట్రం నుంచి తరిమేసింది నిజంకాదా? లులూగ్రూప్, ఫ్లాంక్లిన్ టెంపుల్టన్, రిలయన్స్, అమర్ రాజా సంస్థలు రాష్ట్రానికి ఎందుకు గుడ్ బై చెప్పాయో ముఖ్యమంత్రి చెప్పాలి. 2018 వరకు పెట్టుబడుల అకర్షణలో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం నేడు ఆ జాబితాలోనే ఏపీ ఎందుకు లేకుండా పోయిందో జగన్ సమాధానం చెప్పాలి. చంద్రబాబు పేదలకోసం అమలుచేసిన విదేశీవిద్య పథకం, పెళ్లికానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, చంద్రన్న బీమా, అన్నాక్యాంటీన్ల వంటి వాటిని జగన్ నిర్లాక్షణ్యంగా రద్దు చేశాడు. చంద్రబాబు పేదలకోసం నిర్మించిన లక్షల ఇళ్లను గాలికి వదిలేసి, వాటిని పేదలకు ఇవ్వకుండా, 5 ఏళ్లల్లో 25లక్షల ఇళ్లు నిర్మించి పేదల్ని ఉద్ధరిస్తానన్న జగన్ రెడ్డి, నాలుగేళ్లలో ఒక్కరికి ఒక్కఇల్లు కూడా ఎందుకు కట్టివ్వలే దో, జగనన్న ఊళ్లు అంటూ ఉత్తమాటలతో ఎందుకు ఊదర గొడుతున్నాడో సమాధా నం చెప్పాలి. ప్రజలు చివరకు తమ మానప్రాణాలు..స్వేచ్ఛ, హక్కుల కోసం ఎందుకు పోరాడుతున్నారో... వారికి ఆ పరిస్థితి ఎందుకు కల్పించాడో ముఖ్యమంత్రి చెప్పాలి.

## 40 రోజులైనా చంద్రబాబు ఆవగింజంత అవినీతి చేశాడని కూడా జగన్ నిరూపించలే కపోయాడు

ప్రభుత్వ వైఫల్యాలు, జగన్ దోపిడీని ప్రశ్నిస్తున్నారనే ప్రతిపక్షపార్టీలపై.. నేతలపై జగన్ కక్ష కట్టాడు. తన దోపిడీని, అవినీతిని.. తన ప్రభుత్వ దుర్మార్గాలు, వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నాడన్న అక్కసుతోనే చంద్రబాబుని అన్యాయంగా జగన్ జైలుకు పంపాడు. దేశప్రధానికి కూడా ఆలోచన రాకముందే రాష్ట్ర యువత భవిష్యత్ కోసం చంద్రబాబు ఆలోచించాడు. యువత జీవితాలు బాగుంటే, రాష్ట్రం బాగుపడుతుందన్న గొప్పఆలోచనతో చంద్రబాబు ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేసి అన్యాయంగా టీడీపీ అధినేతను జైలుకు పంపాడు. 40 రోజులైనా ఆవగింజంత అవినీతిని కూడా ప్రజలముందు, న్యాయస్థానాల్లో నిరూపించలేకపోయాడు. 40 రోజులుగా చంద్రబాబు జైల్లో ఉన్నా న్యాయస్థానాలు ఎందుకు వైసీపీ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధీనంలోని విచారణాసంస్థల్ని ప్రశ్నించడం లేదు? అవినీతిపై ఆధారాలు చూపాలని కోర్టులు, న్యాయమూర్తులు ప్రభుత్వాన్ని అడగాలి కాదా?

అమరావతి నిర్మాణాలకోసం ప్రజలసొమ్ము దుర్వినియోగం చేశారన్న మంత్రి బొత్స, నేడు రుషికొండపై జగన్ రెడ్డి నిర్మిస్తున్న రాజప్రాసాదంపై నోరు మెదపడేం?

రాజధాని అమరావతిని సర్వనాశనం చేసిన జగన్ నేడు ఉత్తరాంధ్రను దోచుకో వడానికే తన మకాంను విశాఖపట్నానికి మారుస్తున్నాడు. రుషికొండపై ప్రజల సొమ్ముతో విలాసవంతమైన రాజప్రాసాదాన్ని నిర్మించుకుంటున్నాడు. గతంలో రాజధాని నిర్మాణంపై పిచ్చికూతలు కూసిన మంత్రి బొత్ససత్తిబాబు నేడు రుషికొండపై ముఖ్యమంత్రి కోసం నిర్మిస్తున్న భారీ ప్యాలెస్ పై నోరు మెదపడేం? అమరావతిలో టీడీపీ ప్రభుత్వం నిర్మించిన నిర్మాణాలకు చదరపు అడుగుకి రూ.6 వేలు చెల్లిస్తేనే.. అవినీతి చేశారని గగ్గోలు పెట్టిన వైసీపీనేతలు.. నేడు జగన్ రెడ్డి చదరపు అడుగుకి రూ.28 వేలు చెల్లిస్తుంటే నోరు ఎత్తరేం? జగన్ రెడ్డి బాత్రూమ్ లకు.. టాయ్ లెట్ల నిర్మా ణానికి వేలకోట్ల ప్రజలసొమ్ము తగలేస్తారా?

## సముద్రం పక్కన విలాసవంతంగా జీవించడానికే జగన్ విశాఖ వెళ్తున్నాడు

ఉత్తరాంధ్రప్రజలు అమాయకులు.. వారిముందు తమ ఆటలు సాగుతాయన్నఆలోచన తోనే జగన్ విశాఖపట్నంలో కాపురం పెట్టబోతున్నాడు. ఉత్తరాంధ్ర ప్రజలు నాలుగు న్నరేళ్లుగా తమను పట్టించుకోని జగన్ రెడ్డికి, అతని ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. కేవలం సముద్రం పక్కన విలాసవంతమైన జీవితం గడపడానికే జగన్ విశాఖ పట్నానికి వెళ్తున్నాడు. చంద్రబాబునాయుడి కంటే తాను దేనిలో మెరుగో జగన్ రెడ్డి చెప్పాలి. జగన్ రాష్ట్రానికి పట్టిన శని అని ప్రజలంతా భావిస్తున్నారు" అని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# చంద్రబాబు అరెస్టులో రాజకీయ కక్ష

## ఆయన ఏ తప్పూ చేయలేదన్న చింతా మోహన్

తిరుపతి: టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టులో రాజకీయ కక్ష ఉందని కాంగ్రెస్ నాయకుడు, కేంద్ర మాజీమంత్రి చింతామోహన్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అమాయకుడని.. ఆయన ఏ తప్పూ చేయలేదని తాను నమ్ముతున్నాని..ప్రజలు కూడా నమ్ముతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని చెప్పుకొచ్చారు. న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం తగ్గుతోందన్నారు. చంద్రబాబు కేసులో రుజువులు ఎక్కడ ఉన్నాయి.. చూపించండి అని ప్రశ్నించారు.

చంద్రబాబు అరెస్టులో బీజేపీ ఢిల్లీ పెద్దల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు.

చంద్రబాబు అరెస్టుపై ప్రజాస్వామ్యవాదులు నోరు విప్పాలన్నారు. న్యాయస్థానాలపై నమ్మకం కోల్పోతున్న పరిస్థితుల్లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలన్నారు. న్యాయస్థానాల్లో రాజకీయ ప్రమేయంపై సుప్రీంకోర్టు సీజే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మార్గదర్శిపై కక్ష సాధింపు ఎందుకని అన్నారు. వయస్సుపైబడిన రామోజీరావుపై అక్రమ కేసులెందుకని నిలదీశారు. పాత పెన్షన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలన్నారు. ఇండియన్ పొలిటికల్ సర్వీసా.. ఇండియన్ పోలీస్ సర్వీసా...అని ప్రశ్నించారు. పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో జరిగిన బాంబు దాడిలో 500 మంది మరణించడం బాధాకరమన్నారు. బాంబు దాడులకు కారణమైన అమెరికా, ఇజ్రాయెల్ దేశాలను నరేంద్రమోడీ పొగడటం దారుణమన్నారు. త్వరలో జరుగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని చింతామోహన్ ధీమా వ్యక్తం చేశారుత

# చంద్రబాబు విడుదలకై భువనేశ్వరి ప్రత్యేక పూజలు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలులో సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, త్వరగా జైలు నుంచి విడుదల కావాలని.. ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాజమహేంద్రవరంలోని స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి గట్టున ప్రసిద్ధిగాంచిన ఉమా మార్కండేయ స్వామి ఆలయంలోని పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. అనంతరం దేవీచౌక్‌లో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొని.. బాలాత్రిపుర సుందరి దేవికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఆదిరెడ్డి వాసు పాల్గొని.. అమ్మవారి ఆశీస్సులు పొందారు.

### ఫైబర్ నెట్ కేసులో సీఐడీ పీటీ వారెంట్‌పై విచారణ

## నవంబర్ 10కి వాయిదా వేసిన ఏసీబీ కోర్టు

విజయవాడ: ఫైబర్‌నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఐడీ వేసిన పీటీ వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సీఐడీ తరపు న్యాయవాదులు కోర్టులో ఈ మేరకు మెమో దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం తదుపరి విచారణను నవంబర్ 10కి వాయిదా వేసింది.

**కాల్‌డేటా పిటిషన్‌పై విచారణ 26కి వాయిదా**

మరోవైపు చంద్రబాబు అరెస్టు సమయంలో సీఐడీ అధికారుల కాల్‌డేటాను భద్రపరచాలంటూ ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పైనా ఏసీబీ కోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని ఆదేశించింది. ఈ నెల 26 వరకు సమయం కావాలని సీఐడీ పీపీ న్యాయస్థానాన్ని కోరారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 26కి వాయిదా వేసింది.

# ఉమ్మడి పోరాటం.. సమన్వయంపై చర్చ

### 23న టీడీపీ-జనసేన తొలి జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

అమరావతి, చైతన్యరథం: టీడీపీ-జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ ఖరారయింది. ఈ నెల 23 వ తేదీ సోమవారం రాజమండ్రి లో టీడీపీ - జనసేన తొలి జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరగనుంది. సోమవారం మధ్యాహ్నం 2గంటలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం, తాజా రాజకీయ పరిణామాలు, ఇరు పార్టీల సమన్వయంపై కమిటీ చర్చించనుంది. ఇప్పటికే జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులను ఇరు పార్టీలు ప్రకటించాయి. టీడీపీ నుండి కమిటీలో సభ్యులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య ఉండగా జనసేన నుండి నాదెండ్ల మనోహర్, మహేందర్‌రెడ్డి, కందుల దుర్గేష్, కొటికలపూడి గోవిందరావు, పీ యశస్వి, బొమ్మిడి నాయకర్ సభ్యులుగా ఉన్నారు. ఈ కీలక సమావేశానికి రాజమహేంద్రవరం వేదిక కానుంది. చంద్రబాబు జైలులో ఉన్న రాజమండ్రి నే భేటీ కి వేదికగా నిర్ణయించారు. రాజకీయ కార్యక్రమాల స్పీడ్ పెంచేలా ఈ సమావేశంలో నిర్ణయలు తీసుకోనున్నారు.

### ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై విచారణ నవంబర్ 9కి వాయిదా

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై అంతకుముందే సుప్రీం తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

సెక్షన్ 17 ఏ ఎలాంటి సందర్భాల్లో వర్తిస్తుంది అన్న అంశంపై చంద్రబాబు, సీఐడీ తరపు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక సవరణ చట్టం లక్ష్యాల మేరకు 2018కి ముందు తీసుకున్న నిర్ణయాలకు కూడా 17ఏ వర్తిస్తుందని చంద్రబాబు తరపు న్యాయవాదులు గట్టిగా వాదించారు. సీఐడీ ఈ వాదనను వ్యతిరేకించింది. ఈ చట్ట సవరణ అమల్లోకి రాకముందే ఈ కేసు విచారణ ప్రారంభమయిందని సీఐడీ వాదించింది. 2017లోనే స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు అమలులో జీఎస్టీ చెల్లింపు ఎగవేత, ప్రభుత్వ ధనం దారి మళ్లింపుపై జీఎస్టీ విజిలెన్స్ అధికారులు అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారని, 2018లో 17 ఏ అమలులోకి రాకముందే ఈ కేసులో విచారణ ప్రారంభమైనట్లుగా భావించాల్సివుంటుందని.. కనుక చంద్రబాబుకు 17 ఏ వర్తించదని సీఐడీ వాదించింది. అయితే.. ఆ లేఖ స్కిల్ సెంటర్లకు పరికరాలు సరఫరా చేసిన సంస్థ పన్నుల ఎగవేతకు సంబంధించిందని, దానితో చంద్రబాబుకుగానీ ఆయన ప్రభుత్వానికి గాని ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తరపున న్యాయవాదులు వాదించారు. ఈ కేసులో 2021లో ప్రారంభమైన విచారణ ఆధారంగానే తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అందులో కనీసం చంద్రబాబు ప్రస్తావన కూడా లేదని ఆయన తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీని ప్రకారం ఆయనకు 17ఏ వర్తిస్తుందని గట్టిగా ప్రతివాదనలు చేశారు. చంద్రబాబు న్యాయవాదులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆయనకు 17ఏ వర్తిస్తుందన్నట్లుగా కనబడుతోందని ఒక దశలో ద్విసభ్య ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి వ్యాఖ్యానించటం గమనార్హం. సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు కొన్ని సందర్భాల్లో అసంబద్ధంగా ఉన్నాయని న్యాయనిపుణులు అంటున్నారు. ఇరు పక్షాల వాదనలు నిశితంగా గమనిస్తున్న పలువురు న్యాయనిపుణులు చంద్రబాబుకు అనుకూలంగానే సుప్రీంకోర్టు నిర్ణయం ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. 17ఏ వర్తింపు అంశంపై సుప్రీంకోర్టులో చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వస్తే సీఐడీ ఇప్పటి వరకు నమోదు చేసిన కేసులన్నీ వీగిపోతాయి.



**ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై విచారణ**

ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు దాఖలుచేసిన ఎస్ఎల్‌పీపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం ఎదుట చంద్రబాబు తరపున సిద్దార్థ లూథ్రా, ఏపీ ప్రభుత్వం తరపున రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు. తొలుత సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ పిటిషనర్‌పై మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని... ఒక దానికి సంబంధించిన తీర్పు రిజర్వు అయిందని తెలిపారు. ఫైబర్‌నెట్ కేసులో అరెస్ట్ చేయవద్దని ఇప్పటికే చెప్పారన్నారు. ఏపీ ప్రభుత్వం తరపున న్యాయవాది రంజిత్‌కుమార్ వాదిస్తూ ఒక వ్యక్తి కస్టడీలో ఉన్నప్పుడు మళ్లీ అరెస్ట్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. చంద్రబాబు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోందని... ఈ అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో తెలిపామని చెప్పారు.

ఈ దశలో జస్టిస్ అనిరుద్ బోస్ జోక్యం చేసుకుంటూ.. చంద్రబాబును మీరు విచారించాలనుకుంటే.. ఆయన ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు కదా.. ఫైబర్ నెట్ కేసులో మరోసారి అధికారికంగా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దీనికి రంజిత్‌కుమార్ బదులిస్తూ.. ఆయనను విచారించాలంటే ఈ కోర్టు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ కేసులో మేము కింది కోర్టులో 267 సెక్షన్ కింద వారెంట్ దాఖలు చేశాము. దాని ప్రకారం ఆయనను కస్టడీలోకి తీసుకున్న తరువాత మాత్రమే పోలీసు కస్టడీ కోసం కోరగలమని చెప్పారు.

దీనిపై చంద్రబాబు తరఫు న్యాయవాది లూథ్రా బదులిస్తూ.. ఇదంతా అబద్ధం.. చట్టానికి వక్రభాష్యం చెబుతున్నారు.. సెప్టెంబర్ 9న చంద్రబాబును కస్టడీలోకి తీసుకున్నప్పటినుండి ఇప్పటివరకు ఆ విషయమై నా క్లయింట్‌ను ఒక్క సారి కూడా ప్రశ్నించలేదు అని బదులిచ్చారు. ఈ దశలో విచారణను నవంబర్ 9వ తేదీకి వాయిదా వేస్తున్నట్లుగా చెప్పిన జస్టిస్ బోస్ యథాతథ స్థితి కొనసాగించాలన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపై ముందుగా తీర్పు వెలువరిస్తామని... ఆ తర్వాత ఫైబర్ నెట్ కేసు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. అప్పటి వరకు ఫైబర్ నెట్ కేసులో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. అంతవరకు చంద్రబాబును అరెస్ట్ చేయొద్దని స్పష్టం చేసింది. ఫైబర్ నెట్ కేసులో మిగతా అందరికీ బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు.. చంద్రబాబు పిటిషన్ ను మాత్రం తోసిపుచ్చింది. దీంతో చంద్రబాబు తరపు లాయర్లు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.




# పోలీసులు ఆత్మగౌరవాన్ని చంపుకుని పనిచేయడం సిగ్గుచేటు

### ట్విట్టర్ వేదికగా రాష్ట్ర డీజీపీపై మండిపడ్డ వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో వ్యవస్థలన్ని భ్రష్టు పట్టి పోయాయని, పోలీసులు వారి ఆత్మ గౌరవాన్ని చంపుకుని అధికార పార్టీ నేతలకు ఊడిగం చేయడం సిగ్గుచేటు అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీలోని చోటా-మోటా నాయకులు సైతం పోలీసుల్ని బెదిరిస్తుంటే డీజీపీ కనీసం చర్యలు తీసుకోకపోవడ బాధాకరమని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీని ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. "డీజీపీ గారూ! మీ అధ్యక్షతన పోలీసుల గౌరవం నానాటికి దిగజారి పోతోం ది. అధికార పార్టీ నాయకుల పాదాల వద్ద వారి గౌరవం తలదిం చుకుంటుంది. చోటా - మోటా నాయకులు కూడా పోలీసులను బెదిరిస్తున్నారు. బూతులు తిడుతు న్నారు. పోలీసులు వారి ఆత్మ గౌర వాన్ని చంపుకుని పనిచేస్తున్నారు...


పాపం!అని వర్ల రామయ్య ట్వీట్ చేశారు.






# ఏపీ హేట్స్ జగన్...! ఎందుకుంటే?

అంధ్రప్రదేశ్ ప్రజలు సీఎం జగన్‌రెడ్డిని ఎందుకు ద్వేషిస్తున్నారో తెలియజేస్తూ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఏపీ హేట్స్ జగన్ పేరుతో 24 పేజీల పుస్తకాన్ని విడుదల చేశారు. ఆ పుస్తకంలో ప్రజలకెందుకు ద్వేషిస్తున్నారో సోదాహరణంగా వివరించారు. ఆ వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

1. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై మోపిన అదనపు భారం రూ.8,25,549.
2. విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారు. అయినా కరెంటు కోతలు. బినామీలకు రూ.2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చాడు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో రూ.15 వేల కోట్ల కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది.
3. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారు - అందులో 30 వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి భార్యల మాంగల్యాలు మంటకలిశాయి. మద్యం కమిషన్ ఒక లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కొట్టేసింది. డ్రగ్స్, గంజాయితో యువత నిర్వీర్యమవుతున్నది. ఈ ఆరోగ్య విపత్తును కప్పెట్టుకునేందుకు ఆరోగ్య సురక్ష అని జగన్నాటకాలాడుతున్నారు.
4. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశాడు. 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు.
5. నవరత్నాల పేరుతో నవమోసాలు చేస్తున్నాడు. అమ్మ ఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నాడు. డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, ట్యాక్స్‌లు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేశారు.
6. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు.
7. 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కాజేస్తున్నాడు. విశాఖలోనే రూ.40 వేల కోట్ల భూములు కబ్జా.
8. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10% రిజర్వేషన్ కోతకోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశాడు. 5% కాపు రిజర్వేషన్లు రద్దు చేశాడు. విదేశీ విద్యను నీరుగార్చారు. రంజాన్‌తోఫా రద్దు చేశారు. జీవో నెం.3ని రక్షించకుండా ఎస్టీలకు ద్రోహం చేశాడు.
9. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు, ప్రత్యేకహోదాపై మడమ తిప్పాడు.
10. ధాన్యం సేకరణ తగ్గించారు, పంటలకు మద్దతు ధర ఇవ్వనందున రైతులు రూ.51,700 కోట్లు నష్టపోయారు. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీజలాల్లో రాష్ట్ర హక్కులు ధారాదత్తం చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర రైతులకు ద్రోహం చేశాడు. 2016తో పోల్చి చూస్తే 34 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది సాగు తగ్గిపోయింది.
11. పీఆర్‌సీ 43% నుండి 23% కోత, సీపీయస్‌పై మడమ తిప్పాడు, చంద్రన్న బీమా రద్దు చేసి కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికుల పొట్ట కొట్టాడు. ఉద్యోగ కార్మికులకు రూ.31 వేల కోట్లు బకాయిలు.
12. రాష్ట్రానికి రెండు కళ్ళయిన అమరావతి, పోలవరాన్ని పొడిచేశాడు. భూకబ్జాల కోసం విశాఖపై వాలుతున్నాడు.
13. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారి మళ్ళించాడు.
14. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీ చేసి జగన్‌రెడ్డి కుటుంబం రూ.3.5 లక్షల కోట్లు కొల్లగొట్టింది.
15. వివేకానందరెడ్డిని క్రూరాతిక్రూరంగా గొడ్డలితో నరికి చంపిన నరహంతకుల్ని తాడేపల్లి ప్యాలెస్ కాపాడుతున్నది. నరహంతకులను కాపాడకపోతే తాడేపల్లి ప్యాలెస్ కుట్రలు బయటపడతాయని భయం.
16. ప్రశ్నించిన పౌరులు, మీడియా, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, జైలు నిర్బంధాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయి. రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ బిత్రిస్తు పాలన చేస్తున్నారు.
17. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్నారు.
18. తన దోపిడీని ఎదుటి వారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి నైజం



# సీఎం పదవి కాదు..
# రాష్ట్ర ప్రజల భవిష్యత్తే ముఖ్యం

### టీడీపీతో కలిసి ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పవన్ దిశానిర్దేశం

మంగళగిరి: ముఖ్యమంత్రి పదవి కంటే రాష్ట్ర ప్రజల భవిష్యత్తే తనకు ముఖ్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా పోయేలా... జనసేన, టీడీపీ ప్రభుత్వం వచ్చేలా ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనేతల సమావేశంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం స్థానం పట్ల ఏ రోజూ విముఖత చూపలేదు... సుముఖతతోనే ఉంటా. కానీ, ఈరోజు మన ప్రాధాన్యం సీఎం పదవికంటే ప్రజల భవిష్యత్తు ముఖ్యం. ప్రజల భవిష్యత్తు బాగుండాలన్నదే జనసేన ఆకాంక్ష. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పనిచేయాలి. ప్రతికూల సమయంలోనే నాయకుడి ప్రతిభ తెలుస్తుంది. టీడీపీ-జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలి. వచ్చే ఎన్నికల్లో జనసేన జయకేతనం ఎగురవేయాలి. ఆ దిశగానే టీడీపీతో కలిసి వెళ్తున్నాం. రాష్ట్రానికి మనం బలమైన దిశానిర్దేశం చేయాల్సిన అవశ్యకత ఉంది. ఒకరి అండదండలు లేకుండా జనాదరణతో ఇంతదూరం వచ్చాం. 150 మంది క్రియాశీల సభ్యులతో పార్టీ ప్రారంభమైంది. ప్రస్తుతం పార్టీలో 6.5లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారు. పార్టీ పరంగా ఏ



నిర్ణయమైనా నేను ఒక్కడినే తీసుకునేది కాదు. ప్రజల అభిప్రాయాన్ని పలు నివేదికల ద్వారా తెప్పించుకున్నాం. మన పార్టీకి కళ్లు, చెవులు క్రియాశీల సభ్యులే. క్రియాశీల సభ్యుల అభిప్రాయాలు నివేదిక రూపంలో తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల్లో చిన్న చిన్న ఇబ్బందులున్నా సరిచేసుకుని టీడీపీతో కలిసి ముందుకెళ్లాలి అని పార్టీ శ్రేణులకు సూచించారు.

#### ఇంగ్లీష్ బాగా మాట్లాడతారని బొత్స మంత్రి అయ్యారా?

నిర్బంధ అంగ్ల మాధ్యమంపై మాట్లాడితే ఇంగ్లీష్ మీడియానికి వ్యతిరేకం అంటారు. కాలేజీ స్థాయిలో ఇవ్వాల్సిన టోఫెల్ శిక్షణ 3వ తరగతి నుంచి ఎందుకు? కేవలం ఇంగ్లీష్ మాట్లాడటం కోసమే అయితే... ఇంటర్నెట్‌లో చాలా వెబ్‌సైట్లు ఉన్నాయి. బ్రిటిష్ యాసలో ఇంగ్లీష్ మాట్లాడితే గొప్పని ఎవరు చెప్పారు? భారత రత్న అబ్దుల్ కలాం

ఇంగ్లీష్ మన యాసలోనే ఉంటుంది. మంత్రి బొత్స ఏం ఇంగ్లీష్ మాట్లాడతారని మంత్రి అయ్యారు. ఇంగ్లీష్ భాష నేర్చుకుంటే అద్భుతాలు జరిగితే అమెరికాలో పేదలే ఉండకూడదు. బ్రిటన్, న్యూయార్క్ వంటి దేశాల్లో ఎవరూ రోడ్ల వెంట తిరిగేవారు కాదు. 44వేల పాఠశాలల్లో కేవలం వెయ్యి స్కూళ్లు మాత్రమే సీబీఎస్ఈకి అర్హత

సాధించాయి. ఐబీ సిలబస్ పెట్టడం వెనుక వేరే కుంభకోణం ఉంది. ఒప్పందం జరిగిన తర్వాత ఏదైనా తేడా వస్తే మనం స్విట్జర్లాండ్‌లో కోర్టుకు వెళ్లి దావా వేయాలి. వీటిపై మంత్రి బొత్స సమాధానం చెప్పాలి. 2024లో వైకాపా ప్రభుత్వం దిగిపోయాక విద్యావ్యవస్థలో జరిగిన అవినీతిపై సమీక్షిస్తాం. ఇలాంటి అవకతవకలపై తప్పకుండా విచారణ జరిపిస్తాం. దేశంలో ఐబీ సిలబస్ స్కూళ్లు 1200 మాత్రమే ఉన్నాయి. ఐబీ సిలబస్ వెనక తప్పకుండా స్కాం ఉందని పవన్ కల్యాణ్ అన్నారు.

### ఐఏఎస్ అధికారిని శ్రీలక్ష్మిపై
# అమరావతి రైతుల ఫిర్యాదు

అమరావతి: ఐఏఎస్ అధికారిని శ్రీలక్ష్మిపై అమరావతి రైతులు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 2014లో రాజధాని లేని రాష్ట్రానికి ఇక్కడ 29 గ్రామాల్లో 34వేల ఎకరాలను సేకరించారని.. రైతులతో సీఆర్డీఏ వారు ఒప్పందం చేసుకున్నారని అమరావతి రైతులు తెలిపారు. ఒప్పందం ప్రకారం తమకు 10 సంవత్సరాలు వార్షిక కౌలు ప్రతి సంవత్సరం మేలో చెల్లించాలని.. పట్టాలు ఉన్నవారికి ఇప్పటికే ఎనిమిది సంవత్సరాలు కౌలు చెల్లించారని తెలిపారు. తొమ్మిదవ సంవత్సరం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఐదు నెలల దాటినప్పటికీ ఇప్పటికీ చెల్లించకపోవడంతో కోర్టులో పిటిషన్ వేసినట్లు రైతులు తెలిపారు. వార్షిక కౌలు చెల్లించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారి ఐఏఎస్ శ్రీలక్ష్మి చర్యలు చేపట్టకపోవడంతో కోర్టు ఆదేశాలు అమలు కావడం లేదని అన్నారు. అధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల తాము నష్టపోతున్నామన్నారు. దీంతో సంబంధిత అధికారి శ్రీలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో అమరావతి రైతులు ఫిర్యాదు చేశారు.

## కారును పోలిన గుర్తులపై బీఆర్‌ఎస్ పిటిషన్... కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఎన్నికల్లో కారును పోలిన గుర్తులను ఇతరులకు కేటాయించవద్దంటూ తెలంగాణ అధికార పక్షం బీఆర్‌ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రోడ్డు రోలర్, చపాతీ మేకర్ వంటి గుర్తులు కారు గుర్తును పోలి ఉన్నాయని, దీని వల్ల ఎన్నికల్లో తమకు నష్టం జరుగుతోందని అదివరకే ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లిన బీఆర్‌ఎస్ పార్టీ... అదే విషయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రోడ్డు రోలర్, చపాతీ మేకర్ వంటి ఎన్నికల గుర్తులను ఎవరికీ కేటాయించకుండా చూడాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. బీఆర్‌ఎస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఓకా నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది.సాధారణ ఎన్నికల గుర్తులను ఎవరికీ కేటాయించవద్దని తాము ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినా, ఓటర్లే మీ రోడ్డు రోలర్,చపాతీ మేకర్,కారు గుర్తుకుతేడా తెలుసుకోలేనంత అమాయకులేమీ కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# అప్పులప్రదేశ్‌గా మారిపోయిన ఏపీ

**మరో రూ.2 వేల కోట్ల అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్**

**మండిపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి జీవిరెడ్డి**

అమరావతి(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వారం కూడా ఏపీ ప్రభుత్వం రూ. 2,000 కోట్ల అప్పు కోసం ఇండెంట్ పెట్టింది. దీనితో ఈ సంవత్సరం అప్పు రూ. 70,950 కోట్లకి చేరింది. ఇప్పటికి 9 సార్లు ఎఫ్ఆర్‌బీఎమ్ పరిధి దాటి అప్పు తెచ్చారు. దీంతో రాష్ట్రం మొత్తం అప్పు రూ. 11 లక్షల కోట్లు దాటి, ఏపీ అప్పులప్రదేశ్‌గా మార్చింది. ఇక ఆ దేవుడే దిక్కు అని జీవి రెడ్డి అన్నారు.



## చంద్రబాబుపై వ్యక్తిగత కక్ష తీర్చుకొనేందుకు ప్రజాధనం దుర్వినియోగం

**సీఐడీ చీఫ్, ఏఏజీపై హైకోర్టులో పిటిషన్**

అమరావతి (చైతన్యరథం): సీఐడీ చీఫ్ సంజయ్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఢిల్లీ, హైదరాబాద్‌లో మీడియా సమావేశం పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఏపీ యునైటెడ్ ఫోరం ఫర్ యునైటెడ్ క్యాంపెయిన్ అధ్యక్షుడు సత్యనారాయణ హైకోర్టులో పిటిషన్ వేశారు. చంద్రబాబుపై వ్యక్తిగత కక్ష తీర్చుకొనేందుకు ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. పబ్లిక్ సర్వెంట్‌లుగా ఉండి ప్రెస్ మీట్‌లు పెట్టడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. హోమ్, న్యాయశాఖల కార్యదర్శులను, పలు మీడియా సంస్థలను ప్రతివాదులుగా పేర్కొంటూ పిటిషన్‌దాఖలు చేశారు.

# తమ్ముడికి జగన్‌రెడ్డి దసరా కానుక..

## ఇష్టమొచ్చినట్టు ఇసుక దోచుకో!

- రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను తమ్ముడికి కట్టబెట్టేందుకు దసరా ధమాకా సేల్‌కు తెరలేపిన సీఎం
- టెండర్ నిబంధనలు మార్చేసి, ప్యాకేజ్ బిడ్ సెక్యూరిటీ సొమ్ములో కోత
- టెండర్ డాక్యుమెంట్ ఎవరికీ అందుబాటులో లేకుండా రూ.29.5 లక్షలుగా ధర
- ఇంత భారీ మొత్తంలో ధర బహుశా దేశంలోనే ప్రథమం
- కొత్త నిబంధనలు ఎవరి మేలుకోసమో ముఖ్యమంత్రి, మంత్రి పెద్దిరెడ్డి చెప్పాలి



**ఇసుక దోపిడీని చూస్తూ ఊరుకోబోమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరిక**

అమరావతి:గడచిన నాలుగున్నరేళ్లలో ఇసుక అమ్మకాల్లో భారీ దోపిడీకి పాల్పడి రూ.40 వేలకోట్లు దోచేసిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు రాష్ట్రంలోని ఇసుక తవ్వకాలు మొత్తం తన తమ్ముడు అనిల్‌రెడ్డికి కట్టబెట్టే లా భారీ కుట్రకు పథక రచన చేశారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. జగన్‌రెడ్డి ఇసుక దోపిడీతో పాటు...ఇతర కుంభకోణాలు పూసగుచ్చినట్టు ప్రజలకు ఆధారాలతో సహా వివరించారనే కక్షతోనే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని ఈ అవినీతి ముఖ్యమంత్రి అన్యాయంగా జైల్లో నిర్బంధించాడని, అయినప్పటికీ చంద్రబాబు చూపిన బాటలోనే నేడు తామంతా ప్రజలపక్షాన పోరాడుతూ, జగన్ రెడ్డి అవినీతిని, కుంభకోణాలను బయటపెడుతున్నామని స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2021 ఏప్రిల్ లో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ఇసుక తవ్వకాల టెండర్ అప్పగించినట్టు కలరింగ్ ఇచ్చిన ముఖ్యమంత్రి, ఆ సంస్థను డమ్మీని చేసి వైసీపీ వారితోనే రాష్ట్రంలోని ఇసుక రీచ్ లన్నింటినీ ఇష్టానుసారం తవ్వేసి తన ఖజానా నింపుకున్నాడని ఆరోపించారు. 2019లో అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలలనుంచే జగన్ ఇసుకాసురుడిగా మారి తన జేబులు నింపుకోవడం మొదలెట్టాడు. టీడీపీ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసిన ఉచిత ఇసుక విధానాన్ని తన దోపిడీ కోసమే జగన్ రెడ్డి రద్దుచేశాడు. టీడీపీ ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక రూ.1200 నుంచి రూ.1500 మధ్య లభిస్తే, జగన్ వచ్చాక అదే ట్రాక్టర్ ఇసుకను రూ.7వేలనుంచి రూ.10వేల వరకు అమ్మారు. జిల్లాలవారీగా తన తాబేదార్లను నియమించుకొని భారీగా ఇసుక లూటీకి పాల్పడ్డాడు. దీనిపైన ప్రజల నుండి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో కొత్త ఇసుక విధానం ప్రవేశపెడుతున్నానని నమ్మబలికి ఒక మ్యాచ్ ఫిక్సింగ్ టెండర్ విధానంలో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ కు రాష్ట్రంలోని ఇసుక రీచ్ లన్నీ కట్టబెట్టాడు. ఆ రకంగా మే 2021 నుంచి జయప్రకాశ్ పవర్ వెంచర్స్ అనే సంస్థను అడ్డుపెట్టుకొని తిరిగి తన దోపిడీ ముఠా ఆధ్వర్యంలోనే ఇసుకపై వేలకోట్లు మింగడం మొదలు పెట్టారు. జేపీ పవర్ వెంచర్స్ కు కట్టబెట్టిన టెండర్ కాలపరిమితి మే-2023తో ముగియడంతో, తిరిగి వారికే టెండర్ పొడిగిస్తున్నట్టు ప్రజల్ని మభ్యపెట్టి జగన్ అండ్ కో తమ దోపిడీని కొనసాగించారు. నేడు కొత్తగా రాష్ట్రంలోని శాండ్ రీచ్‌ల నిర్వహణ, అమ్మకాలకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించి ఈ సారి ఏకంగా తన తండ్రి సోదరుడు జార్జిరెడ్డి కుమారుడైన అనిల్ రెడ్డి, ఇతర బినామీలకు రీచ్ లను కట్టబెట్టడాని కి సిద్ధమయ్యాడని పట్టాభి ఆరోపించారు.

### ఇప్పటి వరకు దోచినదాని కంటే రెట్టింపు దోపిడీకి జగన్ రెడ్డి కుట్ర

రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు ప్రారంభించిన నూతన టెండర్ ప్రక్రియకు సంబంధించి జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కీలకమైన టెండర్ డాక్యుమెంట్‌ను ప్రజలకు అందు బాటులో లేకుండా చేసింది. కనీసం ఈ టెండర్లలో పాల్గొనేవారికి ఉండాల్సిన అర్హతలు, ఇతర సాంకేతిక అంశాలకు చెందిన వివరాలు కూడా బయటకు రాకుండా చేయడం కోసం మాత్రమే టెండర్ డాక్యుమెంట్ ధరను జగన్ రెడ్డి అంతపెద్ద మొత్తంలో రూ.29.5లక్షలుగా పెట్టాడు. టెండర్లలో పాల్గొనదలచిన వారు, తమకు కావాల్సిన అర్హతలు ఉన్నా యో లేదో తెలుసుకోవడానికి కూడా రూ.29.5 లక్షలు చెల్లించి టెండర్ డాక్యుమెంట్ కొనుగోలు చేసి చదువుకోవాల్సిందే. ఇది అత్యంత దుర్మార్గం. కేవలం టెండర్ అర్హతలు తెలుసుకోవడానికి ఎవరు మాత్రం రూ.29.5లక్షలు ఖర్చుచేస్తారు? టెండర్ డాక్యుమెంట్ ధర మొత్తం నాన్ రిఫండబుల్ కావటంతో.. తీరా అంత పెద్ద మొత్తం ఖర్చుపెట్టి టెండర్ డాక్యుమెంట్ కొనుగోలు చేశాక, తమకు ఆ టెండర్లలో పాల్గొనే అర్హత లేదని తెలిస్తే, కట్టిన సొమ్ములో పైసా కూడా వెనక్కురాదు. ఇందువల్ల ఎవరూ కూడా అంతపెద్ద మొత్తంలో డబ్బుచెల్లించి టెండర్ డాక్యుమెంట్ కొనుగోలు చేయరన్న దురాలోచనతోనే జగన్ రెడ్డి ఈ పద్ధతిని తీసుకొచ్చాడు. ఆ రకంగా తాను ముందు గానే నిర్ణయించిన వారితో మాత్రమే టెండర్ డాక్యుమెంట్ కొనుగోలు చేయించి, తర్వాత వారికి మాత్రమే రాష్ట్రంలోని ఇసుక రీచ్ లను కట్టబెట్టే కుట్రకు తెరలేపాడు జగన్ రెడ్డి. కేంద్రప్రభుత్వ సంస్థ అయిన ఎంఎస్‌టీసీ (మెటల్ స్క్రాప్ ట్రేడింగ్ కార్పొరేషన్) ఆధ్వర్యంలోని ఈ-ప్రొక్యూర్ మెంట్ ప్లాట్ ఫామ్ లో కేవలం నోటీస్ ఇన్వైటింగ్ టెండర్ (ఎన్ఐటీ) అనే ఒక నామమాత్రపు డాక్యుమెంట్ ను మాత్రమే పొందుపరిచి, దానిలో టెండర్లో పాల్గొనదలచిన వారు, ఒక్కో ప్యాకేజీకి 29.5లక్షలు (జీఎస్టీతో కలిపి) చెల్లించి టెండర్ డాక్యుమెంట్‌ను కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఆ రకంగా రాష్ట్రంలోని మూడు ప్యాకేజీలకు టెండర్ డాక్యుమెంట్లు కొనుగోలు చేయాలంటే దాదాపు రూ.90 లక్షలు వెచ్చించాల్సిందే. ఇంతభారీ మొత్తంలో టెండర్ డాక్యుమెంట్ ధరను దేశచరిత్రలో ఏ ప్రభుత్వం /సంస్థ నేటివరకు నిర్ధారించలేదు. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్.హెచ్.ఏ.ఐ ఈనెల 16వ తేదీన జార్ఖండ్ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి సంబంధించి సుమారు రూ.1000 కోట్లకు టెండర్ పిలిస్తే,దాని టెండర్ డాక్యుమెంట్ ధరను కేవలం రూ.1,00,000గా నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ, వెయ్యికోట్ల ప్రాజెక్ట్‌కు టెండర్ ఫీజుగా కేవలం రూ.లక్షరూపాయలు నిర్దేశిస్తే, జగన్మోహన్‌రెడ్డి, అతని అవినీతి ప్రభుత్వం మాత్రం ఇసుకకు సంబంధించిన మూడుటెండర్ ప్యాకేజీల డాక్యుమెంట్స్ మొత్తం ధరను సుమారు రూ.90 లక్షలుగా నిర్దేశించారు. మొత్తం మూడు ప్యాకేజీల టెండర్ విలువ కలిపినా రూ.1500కోట్లకు మించి ఉండదని పట్టాభి అన్నారు.

గతంలో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థను అడ్డుపెట్టుకొని ఇసుక దోపిడీకి పాల్పడిన జగన్ రెడ్డి, ఇప్పుడు ఏకంగా తన తమ్ముడినే తెరపైకి తెచ్చాడు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సోదరుడు జార్జిరెడ్డి కొడుకైన అనిల్ రెడ్డి, ఇతర బినామీ ముఠాలకు ఇసుక టెండర్లు కట్టబెట్టడం కోసం జగన్‌రెడ్డి ఏకంగా టెండర్ డాక్యుమెంట్ ధరను రూ.29.5 లక్షలుగా నిర్ధారించడమే కాకుండా టెండర్ నియమ నిబంధనలన్నీ మార్చేశాడు. ఇసుక దోపిడీ కోసం జగన్‌రెడ్డి ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడో ప్రజలు గ్రహించాలి. టెండర్ పొందే అర్హత, ఇతర నిబంధనలు ఏపీ ప్రజలకు తెలియకుండా చేయడానికే టెండర్ డాక్యుమెంట్ ఫీజుని రూ.29.50 లక్షలుగా నిర్ణయించారు. దీనిపై సంబంధిత మంత్రి పెద్దిరెడ్డి ఏం సమాధానం చెబుతారు? అంతకుముందే ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నవారు మాత్రమే టెండర్ డాక్యుమెంట్ కొనేలా.. వారికి మాత్రమే కాంట్రాక్ట్ దక్కేలా చేయడానికే జగన్ రెడ్డి.. పెద్దిరెడ్డి ఇలా తెరవెనుక మంత్రాంగం నడిపారు. టెండర్ డాక్యుమెంట్ ధర, ఏపీ ప్రభుత్వం ఇసుక టెండర్లకు సంబంధించి కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలపై తాను ఎంఎస్‌టీసీ నోడల్ అధికారి ప్రబీర్ గోశాల్ తో మాట్లాడితే, ఏపీ ప్రభుత్వమే ఈ వ్యవహారమంతా నడుపుతోందని, టెండర్ డాక్యుమెంట్ ఫీజు.. ఇతరత్రా వ్యవహారాలపై తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారని పట్టాభి తెలిపారు.

### కొత్త నిబందన ఎవరి మేలుకోసమో ముఖ్యమంత్రి చెప్పాలి

గతంలో 2021 సంవత్సరంలో ఇసుక టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న వారు, తాము చెల్లించాల్సిన బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ మూడు ప్యాకేజీలకు కలిపి రూ.120 కోట్లు ఉంటే, ఆ మొత్తంలో 50 శాతం అంటే రూ.60 కోట్లు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలన్న నిబంధన ఉండేది. మిగతా 50శాతం సొమ్ము మాత్రమే బ్యాంక్ గ్యారెంటీ రూపంలో చెల్లించే వెసులుబాటు ఉండేది. బ్యాంక్ గ్యారెంటీ అనేది మనం కట్టాల్సిన సొమ్ములో కేవలం 10 నుంచి 15 శాతం మాత్రమే బ్యాంకులకు చెల్లించి పొందే సౌకర్యం అన్న విషయం అందరికీ తెలిసిందే. బ్యాంక్ గ్యారెంటీ ద్వారా మనం తక్కువ మొత్తం వెచ్చించి, బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించే అవకాశముంటుంది. 2021లో కచ్చితంగా 50 శాతం బిడ్ డిపాజిట్ డీడీ రూపంలో చెల్లించి, మిగిలిన 50 శాతానికి మాత్రమే బ్యాంక్ గ్యారెంటీ వెసులుబాటు కల్పించారు. కానీ నేడు జగన్ రెడ్డి నూటికి నూరు శాతం అంటే బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం కూడా బ్యాంక్ గ్యారెంటీ రూపంలో సమర్పించే విధంగా టెండర్ నిబంధనలలో మార్పులు చేసి, తన బినామీలకు భారీ మేలు చేస్తు న్నారు. నేడు విడుదల చేసిన టెండర్లలో మూడు ప్యాకేజీలకు కలిపి గతం కంటే రూ.43 కోట్ల భారీ డిస్కౌంట్ ఇచ్చి, కేవలం రూ.77 కోట్లు మాత్రమే బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ తీసుకుంటున్నారు. తీసుకునే ఆ మొత్తం కూడా పూర్తిగా బ్యాంక్ గ్యారెంటీ రూపంలో తీసుకునే అవకాశం కల్పించడంతో టెండర్ దక్కించుకున్నవారు కేవలం తమ జేబులో నుండి ఒక పదికోట్ల రూపాయలు వెచ్చిస్తే తాము సమర్పించాల్సిన రూ. 77 కోట్ల డిపాజిట్ మొత్తం బ్యాంక్ గ్యారెంటీల రూపంలో సిద్ధమైపోతుంది. అ విధంగా జగన్ రెడ్డి తన తమ్ముడు, ఇతర బినామీలపై ఏ మాత్రం ఆర్థిక భారం పడకుండా చిల్లర డబ్బులతోనే వేలకోట్ల విలువైన ఇసుక టెండర్లు దక్కే విధంగా పథక రచన చేశాడని పట్టాభి విమర్శించారు.

### ఈసారి టెండర్ ప్రక్రియలో ఎన్ని తేదీలు మారుస్తాడో?

నేటివరకు ప్రజల దృష్టిలోకి రానటువంటి మరొక కుట్రపూరితమైన విషయం ఏమిటంటే, 2021 ఇసుక టెండర్లలో జగన్మోహన్ రెడ్డి, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వంటి తన బినామీ సంస్థల వెసులుబాటు కోసం టెండర్ దాఖలు తేదీలను ఒకసారి కాదు ఏకంగా నాలుగుసార్లు మార్చాడు. ముందుగా ప్యాకేజీ-1 బిడ్ దాఖలుకు 04-02-2021గా తేదీని నిర్ణయించి, తర్వాత 17-02-2021కి ఒకసారి, 25-02-2021కి ఇంకోసారి, చివరగా 03-03-2021కి మార్చారు. ఆ విధంగా మొత్తం మూడుసార్లు తేదీలను మార్చడం ద్వారా జగన్ రెడ్డి తన బినామీలకు మేలు చేశాడు. అదే విధంగా ప్యాకేజీ-2 బిడ్ దాఖలుకు ముందుగా 04-02-2021 తేదీని నిర్ణయించి తర్వాత 17-02-2021కి ఒకసారి,మరలా 25-02-2021కి మరోసారి, ఆ విధంగా తేదీలు మార్చాడు జగన్‌రెడ్డి. ప్యాకేజీ-3 బిడ్ దాఖలుకు ముందుగా04-02-2021 తేదీని నిర్ణయించి తర్వాత 17-02-2021కి ఒకసారి, మరలా 25-02-2021కి ఇంకోసారి, ఆ విధంగా తేదీలు మార్చి, తన బినామీలకు వెసులు బాటు కల్పించాడు.

- (మిగతా వివరాలు 6లో)

### తన వారికోసం టెండర్ బిడ్ సెక్యూరిటీ డిపాజిట్‌లో కూడా జగన్ రెడ్డి భారీ డిస్కౌంట్

గతంలో 2021లో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ఇసుక రీచ్ లు కట్టబెట్టిన సందర్భంలో బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ కింద రాష్ట్రంలోని మూడు ప్యాకేజీలకు కలిపి, రూ.120కోట్లు వసూలు చేశారు. 2021లో ప్యాకేజీ-1 కింద (శ్రీకాకుళం, విశాఖ పట్నం, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాలు) బిడ్ సెక్యూరిటీ రూ.40 కోట్లు పెడితే, ఇప్పుడు జగన్ రెడ్డి దసరా డిస్కౌంట్ సేల్ సందర్భంగా ప్యాకేజీ-1 బిడ్ సెక్యూరిటీ డిపాజిట్‌ను రూ.27 కోట్లకు తగ్గించారు. ప్యాకేజీ-2 కింద (పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు) బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ 2021లో రూ.50కోట్లుగా ఉంటే, ఇప్పుడు దాన్ని ముఖ్యమంత్రి తన తమ్ముడి కోసం రూ.35 కోట్లకే పరిమితంచేశారు.

ప్యాకేజీ-3 కింద(నెల్లూరు, చిత్తూరు, అనంత పురం, కర్నూలు, కడప జిల్లాలు) బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ గతంలో రూ.30కోట్లుంటే ఇప్పుడు రూ.15 కోట్లకే పరిమితమైంది. మొత్తంగా రాష్ట్రంలోని ఇసుకరీచ్‌ల తాలూకా మూడు ప్యాకేజీల బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ గతంలో రూ.120 కోట్లుంటే, దాన్ని ఇప్పుడు కేవలం రూ.77కోట్లకే పరిమితం చేశారు. ఈ విధంగా జగన్‌రెడ్డి తన బినామీల కోసం ఈ సంవత్సరం దసరా సందర్భంగా బిడ్ సెక్యూరిటీ డిపాజిట్‌లో రూ.43 కోట్ల భారీ డిస్కౌంట్‌ను ప్రక టించాడు. ఇది కేవలం తన వారిపై పడబోయే ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం మాత్రమే. రాష్ట్రంలోని మూడు ప్యాకేజీలలోని ఇసుక రీచ్‌ల సంఖ్య తగ్గని సందర్భంలో, అందుబాటులోకి రాబోయే కోట్ల టన్నుల ఇసుక పరిమాణంలో కూడా ఏమాత్రం తేడా రాని సందర్భంలో సెక్యూరిటీ డిపాజిట్‌లో కోత ఎందుకు విధించారో జగన్‌రెడ్డి జవాబు చెప్పాలి. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ తగ్గించడంతో పాటు, ఇతర కొన్ని నిబంధనలు కూడా తమ్ముడు అనిల్‌రెడ్డికి అనుకూలంగా ముఖ్యమంత్రి మార్చేశాదని పట్టాభి ఆరోపించారు.

# జగన్ నిర్మాణాలు చివరికి ప్రజల పరమే: అనిత

- రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం వేసిన జగన్ రెడ్డి.. తన నివాసం కోసం రూ.400 కోట్ల ప్రజల సొమ్ము తగలేస్తున్నాడు
- బాత్రూమ్ నిర్మాణానికి రూ.25లక్షలు ఖర్చుపెడుతున్న జగన్ రెడ్డి పేదవాడా?

అమరావతి: ఉత్తరాంధ్రలోని ప్రకృతి సంపద, ప్రజల సొమ్ము, ప్రభుత్వ ఆస్తుల్ని కొట్టేయడానికే జగన్ రెడ్డికి ఉన్నఫళంగా విశాఖపట్నంలో నివాసముండాలనే ఆలోచన వచ్చిందని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. దానికోసం ఏకంగా సాగర నగరానికే తలమానికంగా నిలిచే రుషికొండను ముఖ్యమంత్రి బోడికొండగా మార్చేసి,ఆ కొండను తన అడ్డాగా మార్చుకుంటున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంపై రూ.10లక్షల కోట్లకు పైగా అప్పులభారం మోపిన వ్యక్తి తననివాసం కోసం రూ.400కోట్లు తగలేయడం ఎంత దారుణమో ప్రజలే ఆలోచించాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రుషికొండపై ఉన్న రిసార్ట్స్, ఇతర పర్యాటక నిర్మాణాల్ని తొలగించి, తన రాజ ప్రాసాదం నిర్మించుకుంటున్న జగన్ రెడ్డి, నిర్మాణంలో భాగంగా ఒక్కో చదరపు అడుగుకి రూ.24 వేల రూపాయల వ్యయంతో, మొత్తంగా రూ.164 కోట్లతో అంచనాలు రూపొందించారు. జగన్ తన రాజ భవనం నిర్మించుకోవడానికి అప్పటికే అంతకు ముందు రుషి కొండపై ఉన్న దాదాపు రూ.200 కోట్ల విలువైన నిర్మాణాలను నేలమట్టం చేయించాడు. అక్కడి మట్టిని, ఇతరత్రా భవన నిర్మాణ వ్యర్థాలను రూ.190 కోట్లకు అమ్ముకున్నారు. రూ.164కోట్ల అంచనా వ్యయంతో రుషికొండపై తాను నివాసముండటానికి రాజభవనం నిర్మాణాన్ని మొదలుపెట్టిన జగన్‌రెడ్డి, ఇప్పుడు ఆ వ్యయాన్ని ఏకంగా రూ.350 నుంచి రూ.400 కోట్లకు పెంచాడని అనిత విమర్శించారు.

రాష్ట్రంపై రూ.10లక్షల కోట్లకు పైగా అప్పుల భారం మోపిన జగన్‌రెడ్డి..ప్రజలకు అరకొర సంక్షేమం అందిస్తూ, ఉద్యోగులకు సరిగా జీతాలు, పింఛన్ దారులకు నెలానెలా సక్రమంగా పింఛన్లు అందించకుండా తన ప్యాలెస్ నిర్మాణానికి మాత్రం ఏకంగా రూ.350 కోట్ల నుంచి రూ.400కోట్లు వెచ్చిస్తున్నాడు. ప్రజలు.. రాష్ట్రం ఎలాపోతే నాకేంటి.. నా దర్జా.. రాజభోగాలు మాత్రం తగ్గకూడదన్నదే జగన్‌రెడ్డి ఆలోచన. కేవలం లక్షా 40వేల చదరపు అడుగుల భవననిర్మాణానికి రూ.400కోట్లు ఖర్చు చేయడం ఎంత దారుణమో ప్రజలు ఆలోచించాలని అనిత అన్నారు.



### రూ.400 కోట్లతో భారీ రాజభవనం నిర్మించుకుంటున్న జగన్ రెడ్డి పేదవాడా?

గతంలో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లోఉన్న తరుణంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండి, రాజధాని అమరావతిలో ప్రభుత్వభవనాల నిర్మాణం చేపట్టారు. ఆనాడు సచివాలయం..శాసనసభ... శాసనమండలి... హైకోర్ట్ వంటి వాటి నిర్మాణానికి చదరపు అడుగుకి రూ.6వేల చొప్పున ఖర్చుపెట్టారు. దానికే చంద్రబాబు ఇష్టమొచ్చినట్టు ప్రజల సొమ్ము కాజేస్తున్నా డని వైసీపీ నేతలు గగ్గోలు పెట్టారు. మరిప్పుడు అదే వ్యక్తులు అప్పులు అప్పారావు అడ్డగోలుగా దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో తానొక్కడే ఉండటం కోసం రుషికొండపై నిర్మిస్తున్న రాజభవనం గురించి, దాని కోసం తగలేస్తున్న ప్రజల సొమ్ము గురించి ఎందుకు మాట్లాడరు? చంద్రబాబు అమరావతిలో నిర్మించినభవనాలు మొత్తం ప్రజలకోసం.. ప్రభుత్వం కోసమే నిర్మించారు తప్ప, ఆయనకోసం కాదు. కానీ నేడు జగన్‌రెడ్డి రుషికొండపై నిర్మిస్తున్న భారీ భవన సుముదాయం మొత్తంలో ఆయన, ఆయన భార్య, సెటిల్మెంట్లు చేసే సజ్జల, పార్టీ వ్యవహారాలు చక్కబెట్టే విజయసాయి తప్పఎవరూ ఉండరు. కేవలం నలుగురు, ఐదుగురు ఉండటానికి పర్యాటక ప్రాంతాన్ని కబళించి మరీ రూ.400కోట్లతో నిర్మాణాలు చేస్తున్న జగన్‌రెడ్డి పేదవాడా? జగన్‌రెడ్డి రాజభవనంలో నిర్మిస్తున్న బాత్రూమ్ నిర్మాణ ఖరీదే రూ.25లక్షలు. ప్రజలకు సంక్షేమం అందించడానికి, ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులులేవు.. మొత్తం రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పే జగన్‌రెడ్డి.. మంత్రులు రుషికొండ నిర్మాణానికి వందల కోట్లు దుర్వినియోగం చేయడాన్ని ఏమనాలి? జగన్‌రెడ్డి వాలకం చూస్తే రుషికొండను శాశ్వతంగా తనపరం చేసుకోవడానికే దానిపై అంత సొమ్ముతో భవనం నిర్మిస్తున్నాడనే సందేహం కలుగుతోంది. జగన్ రెడ్డికి విలాస భవనాలపై ఉన్న వ్యామోహం దేశంలో ఎవరికీ ఉండదు. ఇప్పటికే ఊరికొక ప్యాలెస్ నిర్మించుకున్న జగన్‌రెడ్డి... లండన్లోకూడా ఒక భారీ ప్యాలెస్ కొనబోతున్నట్లు తెలిసిందని అనిత ఆరోపించారు..

### ఏదో ఒకనాడు ప్రజల పరం కాక తప్పదు

జగన్‌రెడ్డి రుషికొండపై తాను ఉండటానికి నిర్మిస్తున్న భవనానికి వెచ్చిస్తున్న రూ.400కోట్ల సొమ్ముతో కొన్నేళ్లపాటు పేదలకు అన్న క్యాంటీన్ల ద్వారా కడుపు నింపవచ్చు. అదే సొమ్ముతో ఎన్నో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించవచ్చు. వృద్ధులు, వికలాంగులకు కొన్నేళ్లు పింఛన్లు ఇవ్వవచ్చు. కానీ ఇలాంటి మంచిపనులు చేయడానికి జగన్‌రెడ్డికి మనసురాదు. జగన్‌రెడ్డి ఈ విధంగా ప్రజల సొమ్ముతో కట్టే భవనాలు.. ఆక్రమించే ఆస్తులు అన్నీ ఏదో ఒకనాడు ప్రజల పరం కాక తప్పదని అనిత హెచ్చరించారు.

# తమ్ముడికి జగన్‌రెడ్డి దసరా కానుక..

## ఇష్టమొచ్చినట్టు ఇసుక దోచుకో!

*(6వ పేజీ తరువాయి)*

గతంలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియ సందర్భంగా ఆనాటి ప్రభుత్వం బిడ్ దాఖలు గడువు తేదీకి ఎవరూ బిడ్ దాఖలు చేయకపోవడంతో ఒక్కసారి మాత్రమే వారం రోజుల గడువు పొడిగించినందుకు, దాన్ని తీవ్రమైన నేరంగా చిత్రీకరించి చంద్రబాబుపై తప్పుడు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించిన జగన్‌రెడ్డి నేడు ఇసుక టెండర్లలో రెండు, మూడు సార్లు తేదీలను మార్చిన విషయంపై ఏం జవాబు చెబుతాడని పట్టాభి ప్రశ్నించారు.

### ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే..

ప్రభుత్వం టెండర్ డాక్యుమెంట్ అందరికీ దక్కనివ్వకుండా ఎందుకు చేస్తోందో.. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం ఎందుకు తగ్గించారో, డిపాజిట్ మొత్తం 50 శాతం డీడీ ద్వారా చెల్లింపు నిబంధనను ఎందుకు మార్చారో సంబంధిత శాఖా మంత్రి పెద్దిరెడ్డి, డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డి సమాధానం చెప్పాలి. గతంలో కూడా ఇలానే ఇసుక రీచ్‌లకు సంబంధించిన టెండర్ డాక్యుమెంట్స్ బయటకు రాకుండా జగన్‌రెడ్డి.. పెద్దిరెడ్డి వాటిని తొక్కిపెట్టారు. ఇంతకు ముందు కూడా జగన్ సర్కార్ జయప్రకాశ్ పవర్ వెంచర్స్‌కు రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను అప్పగించడానికి ట్రిడెంట్ కెంఫార్, కే.ఎన్.ఆర్ కన్ స్ట్రక్షన్స్ వంటి బినామీ సంస్థల్ని తెరపైకి తెచ్చింది. ట్రిడెంట్ కెంఫార్ సంస్థకి జగన్‌రెడ్డి చేసే ప్రతి కుంభకోణంలో భాగస్వామ్యం ఉంది. అది లిక్కర్ కుంభకోణమైనా.. సోలార్ స్కామ్ అయినా.. ట్రిడెంట్ కెంఫార్ సంస్థ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఇప్పుడు కూడా అలానే ప్యాకేజీల వారీగా ఏ కంపెనీలు టెండర్లు వేయాలో.. ఎలా తమ్ముడు అనిల్‌రెడ్డి/ బినామీలకు ఇసుక రీచ్‌లు అప్పగించాలో ముందే ముఖ్యమంత్రి ప్లాన్ చేసి పెట్టాడు. తన అనుమాయులకే ఇసుక రీచ్ లు అప్పగిస్తే ఇక ఎన్జీటీని, కోర్టుల్ని, పర్యావరణాన్ని పట్టించుకోకుండా ఇష్టమొచ్చినట్టు ఇసుక తవ్వుకోవచ్చన్నదే జగన్ ఆలోచన. కొత్తగా ఇసుక రీచ్ లకు సంబంధించి ప్రభుత్వం పిలిచిన టెండర్ల తాలూకా డాక్యుమెంట్స్‌ను పెద్దిరెడ్డి తక్షణమే బయట పెట్టాలి. వాటిలోని అర్హత తదితర అంశాలపై పొందుపరిచిన నియమ నిబంధనలు ప్రజలకు తెలియాలి. ఇసుక అనేది రాష్ట్ర సంపద. జగన్ రెడ్డి అదంతా తన సొంత ఆస్తి అన్నట్టు ఎవరికి పడితే వారికి దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకోం. గతంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా రాష్ట్ర సంపద అయిన ఇసుకను అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా చంద్రబాబునాయుడు ఉచితంగా అందిస్తే, నేడు జగన్‌రెడ్డి అటువంటి రాష్ట్ర సంపదను తన బినామీలకు కట్టబెట్టి, ప్రజలపై మోయలేనంత భారం వేసి, వేలకోట్లు దోచుకుంటున్నాడు. ఎట్టి పరిస్థితుల్లో జగన్‌రెడ్డి దోపిడీని అడ్డుకుంటాం. ప్రభుత్వం అడ్డగోలుగా తీసుకొచ్చిన ఇసుక టెండర్లపై ఇప్పటికే కాంట్రాక్టర్లు ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర సంపదను జగన్ రెడ్డికి, అతని తమ్ముడికి కట్టబెట్టే వాళ్లకు ఊడిగం చేస్తానంటున్న డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డిని కూడా వదిలిపెట్టం.

నాలుగున్నరేళ్లలో 2.50లక్షల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి అవినీతి గురించి ఉపన్యాసాలు ఇస్తుంటే, ప్రజలకు నవ్వాలో, ఏడవాలో తెలియడంలేదు. లక్షలకోట్ల ప్రజల సొమ్ముని, ప్రకృతి సంపదను అప్పనంగా దిగమింగుతున్న జగన్ రెడ్డి.. తానేదో సచ్ఛీలుడు అయినట్టు, తప్పు చేయని చంద్రబాబునాయుడిపై నిందలేస్తూ, ఆయన్ని ప్రజల్లో దోషిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నాడు. టెండర్ డాక్యుమెంట్ ధర ఆకాశాన్నంటేలా పెట్టడం దగ్గరనుంచీ.. టెండర్ డాక్యుమెంట్లో నిబంధనల తాలూకా సమాచారం.. బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము తగ్గింపునకు కారణం.. డీడీల రూపంలో కాకుండా బ్యాంక్ గ్యారెంటీ ఇస్తే సరిపోతుందన్న నిబంధన వెనకున్న రహస్యం సహా అన్ని వాస్తవాలు ముఖ్యమంత్రి తక్షణం ప్రజలకు తెలియచేయాల్సిందే. తమ్ముడి కోసం జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఇసుక దసరా బంపర్ డిస్కౌంట్ గుట్టంతా బయటకు రావాల్సిందేనని పట్టాభిరామ్ డిమాండ్ చేశారు.

# పేద కుటుంబం ఉండటానికి సెంటుస్థలం సరిపోతుందా...

- నువ్వు, నీ భార్య ఉండేందుకు భారీ రాజభవనాలు కావాలా?
- ఇదేం న్యాయం జగన్ రెడ్డీ: గుమ్మడి సంధ్యారాణి

అమరావతి: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు.. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో హైదరాబాద్‌లో ఉన్న చిన్న ఇంటిని కూడా అమ్ముకునేందుకు సిద్ధపడ్డారని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన జగన్ రెడ్డి అతి తక్కువ సమయంలో ప్రతి నగరంలో విలాసవంతమైన రాజభవనాలు నిర్మించే స్థితికి ఎలా వచ్చాడో ప్రజలే గ్రహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇడుపులపాయలో పెద్ద రాజభవనం.. పులివెందులలో ఒక రాజభవనం.. బెంగళూరులో అమెరికా శ్వేతసౌధాన్ని తలపించే భారీ రాజప్రాసాదం.. హైదరాబాద్‌లో మరో రాజభవనం.. తాడేపల్లిలో తాను ఉంటున్న భారీ నివాస సముదాయం ఇవీ జగన్ రెడ్డి నివాసమందిరాలు. వీటిని ఇళ్లు అనడం అంటే వాటి హంగుని... నిర్మాణ కౌశలాన్ని కించపరచడమే అవుతుందని సంధ్యారాణి అన్నారు.

చంద్రబాబు ఆనాడు రాజధానిలో కేవలం రూ.560 కోట్లతో ప్రభుత్వ, ఇతర అవసరాలకోసం అనేక నిర్మాణాలు చేపడితే, నేడు జగన్ రెడ్డి కేవలం తాను, తన భార్య ఉండటం కోసం రూ.400 కోట్లతో రుషికొండపై భారీ భవనం నిర్మించుకుంటున్నాడు. ఇంత తక్కువ సొమ్ముతో భారీ రాజభవనం నిర్మించుకుంటున్న జగన్ రెడ్డి నిజంగా పేదవాడేనని సంధ్యారాణి ఎద్దేవా చేశారు. తాను పేదవాడినని చెబుతున్న జగన్ రెడ్డి నిజంగా సైకోనే. ఎందుకంటే ముఖ్యమంత్రిగా నాలుగున్నరేళ్లు పూర్తిచేసుకున్నా కూడా ఇప్పటికీ ఆయన చెప్పే అబద్ధాలు.. అసత్యాలు వింటే అదే నిజమనిపిస్తోంది. జగన్ రెడ్డిని విశాఖపట్నానికి రమ్మని ఎవరు అడిగారు.. అక్కడి ప్రజలే ఈ సైకో ముఖ్యమంత్రి వస్తే తమ పరిస్థితి ఏమిటా అని భీతిల్లిపోతున్నారు. ఇప్పటికే విజయసాయిరెడ్డి సహా జగన్ రెడ్డి.. అతని పార్టీవాళ్లంతా కలిసి విశాఖ నగరాన్నికబ్జాలకు, సెటిల్మెంట్లకు, దోపిడీలకు కేరాఫ్‌గా మార్చారని సంధ్యారాణి విమర్శించారు.

పేదకుటుంబం ఉండటానికి సెంటుస్థలం.. జగన్ దంపతులకు లక్షా 40వేల చదరపు అడుగుల భారీ రాజభవనం..

నలుగురు సభ్యులుండే పేద కుటుంబం నివాసముండటానికి సెంటు స్థలం సరిపోతుందని చెబుతున్న జగన్ రెడ్డి, తాను.. తన భార్య ఉండటానికి మాత్రం లక్షా40వేల చదరపు అడుగుల్లో భారీ భవనం ఎందుకు నిర్మించుకుంటున్నాడు? బాత్రూమ్ నిర్మాణానికి రూ.25లక్షలు ఎందుకు వెచ్చిస్తున్నాడు. నిజంగా పేదలపై.. అక్కచెల్లెమ్మలపై జగన్ రెడ్డికి అంత ప్రేమే ఉంటే, వారికి ఇళ్ల నిర్మాణానికి ఇంటికి రూ.20లక్షలు ఎందుకు ఇవ్వడు? రాత్రికి రాత్రి ప్రజలసొమ్ము గజదొంగలా దోచేస్తున్న జగన్ రెడ్డి పైకి మాత్రం బీద అరుపులు అరుస్తున్నాడు. జగన్ రెడ్డి పాద ప్రభావం వల్లే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితి వచ్చింది. 151 స్థానాలు గెలిచానని విర్రవీగడం తప్ప.. ప్రజలకు మంచిచేయడం.. సుపరిపాలన అందిచడం మాత్రం చేతకాదు. నాలుగున్నరేళ్లపాటు కబుర్లు, కట్టుకథలతో కాలక్షేపం చేసిన జగన్ రెడ్డి.. బటన్ నొక్కుడుతో ప్రజల్ని ఉద్ధరిస్తున్నానని దీర్ఘాలు తీసి మరీ చెబుతున్నాడు. జగన్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా తన సుఖం కోసం అన్నీ చేసుకుంటున్నాడని ప్రజలకు అర్థమైంది.



రెండు కిలోమీటర్ల దూరానికే రెండుసార్లు హెలికాప్టర్ వినియోగించినపుడే జగన్ రెడ్డి ఎంత పేదవాడో ప్రజలు గ్రహించారు. కరోనా సమయంలో వేలాది ప్రజలు చనిపోయినా ఏనాడూ ఒక్క ఇంటి ముఖం కూడా చూడని జగన్ రెడ్డి.. నేడు పేదలకోసం తాను ఉన్నానని చెప్పడం నిజంగా సిగ్గుచేటని సంధ్యారాణి విమర్శించారు.

### కక్షకట్టి చంద్రబాబుని జైలుకు పంపాడు

ఏ తప్పూ చేయని చంద్రబాబుని 40 రోజులుగా జైల్లో పెట్టిన జగన్ రెడ్డి.. తాను మాత్రం ఏ తప్పూ చేయనివాడిలా నీతివాక్యాలు ఉపదేశిస్తున్నాడు. నిజంగా చంద్రబాబు తప్పు చేసుంటే జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లు ఆగేవాడు కాదు. ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే ఆయన్ని జైలుకు పంపేవాడు. కేవలం చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తూ.. తన అవినీతిని, దోపిడీని, దుర్మార్గాలను ప్రజలకు తెలియచేస్తున్నాడనే ఆయనపై కక్ష కట్టి అన్యాయంగా జైలుకు పంపాడు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా... కుటిల రాజకీయాలు చేసినా.. ప్రజలు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసి.. జగన్ రెడ్డిని శాశ్వతంగా రాష్ట్రం నుంచి తరిమికొట్టడం ఖాయమని సంధ్యారాణి హెచ్చరించారు.

చైతన్యరథం

# ప్రజలంతా సైకిల్ ఎక్కాలి... సైకోను తొక్కాలి

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై 37వ రోజూ కొనసాగిన నిరసనలు - 'బాబుతో నేను' కార్యక్రమం ద్వారా అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరణ ర్యాలీలు, పాదయాత్రలతో అధినేతకు సంఘీభావం

అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ పార్టీ శ్రేణుల నిరసనలు 38వ రోజు శుక్రవారం కూడా కొనసాగాయి. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల తెలుగుదేశం నాయకులు గుమ్మిలేరులో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులంతా బస్టాండ్ సెంటర్లో ఒంటి కాలిపై నిల్చుని వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి, అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలి అని నినాదాలు చేశారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం టీడీపీ కార్యాలయం నుండి ఊబలంక అంకాలమ్మ అమ్మవారి గుడికి టీడీపీ నాయకుల అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో ఇంఛార్జ్ మద్దిపాటి వెంకట్రాజు అధ్వర్యంలో నల్లజర్ల గ్రామంలో రోడ్డుపై వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమం 9వ రోజు నెహ్రూ పిపి ప్రసాద్, సురేఖ దంపతులు హోమం నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఎన్జీఓ కాలనీ ఎన్టీఆర్ విగ్రహం నుంచి టీడీపీ ఆఫీస్ వరకు తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు, చదలవాడ అరవింద్ బాబు, కడియాల వెంకటేశ్వరరావు, నల్లపాటి రాము, గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో తెలుగుయువత నాయకులు, పోలీసుల మధ్య తోపులాట జరగగా తెలుగుయువత నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిత్తూరులో టీడీపీ నేత జగన్ మోహన్ అధ్వర్యంలో నవ చండీయాగం నిర్వహించారు. టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరుకు చేరుకోగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. హిందూపురం పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వజ్రకూటం గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం పరిజల్లిపేట గ్రామానికి చెందిన ఈర్ల చక్రరావు అనే దివ్యాంగుడు చంద్రబాబుపై అభిమానంతో ఆయన అక్రమ కేసు నుండి బయటపడి సంపూర్ణ ఆయురారోగ్యాలతో మళ్ళీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటూ మూడు చక్రాల ద్విచక్ర వాహనంపై భవాని దీక్షతో విజయవాడ ద్విచక్ర వాహన యాత్ర చేపట్టారు. టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య స్థానిక నాయకులతో కలిసి కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం పెరుమళ్ళపురం గ్రామం నుంచి ఏ వి నగరం గ్రామం వరకు పాదయాత్ర చేసి ఏ వి నగరం గ్రామంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి గుడిలో ఘనంగా పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పూజలు నిర్వహించారు. మూలా నక్షత్రం సందర్భంగా చంద్రబాబు ఆరోగ్యం కోసం ప్రత్తిపాటి పుల్లారావు పూజలు నిర్వహించారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం పెనుమాక టీడీపీ నాయకులు అవల రవికిరణ్ కనకదుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు కృష్ణారావుపాలెంలో ఉన్న మసీదులో టీడీపీ నాయకులు ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పి గన్నవరం నియోజకవర్గం, పొతవరం గ్రామంలో టీడీపీ పార్లమెంట్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సుభాహన్ ఆధ్వర్యంలో దువా నిర్వహించారు. రాజమండ్రి దేవీ చౌక్ లో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలకు నారా భువనేశ్వరి హాజరై అక్కడి బాలా త్రిపుర సుందరి దేవి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతపురం జిల్లా రాప్తాదు నియోజకవర్గ కేంద్రంలోని టీడీపీ కార్యాలయం అవరణలో జరిగిన "వాల్మీకి గర్జన సభ" లో కాలువ శ్రీనివాసులు, బి.కే.పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.













చైతన్యరథం

# రాజధానిపై మాట తప్పి.. మడమ తిప్పారు

రాష్ట్ర రాజధాని అంశంపై మాటతప్పుతూ.. మడమ తిప్పుతూ నాలుగున్నరేళ్లుగా జగన్ రెడ్డి పాలన సాగింది. చివరకు రాజధాని లేకుండానే ఆయన పాలన ముగియబోతోంది. మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నాశనం చేశారు. ప్రతి సంక్రాంతికి, ఉగాదికి, దసరాకు రాజధానిని విశాఖకు తరలిస్తున్నామని గత నాలుగేళ్లుగా ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. తాజాగా దానిని డిసెంబర్‌కు వాయిదా వేసుకున్నారు. రాజధాని పేరుతో ఉత్తరాంధ్ర ప్రజలను ఊరిస్తున్నారు. రాజధాని అంశంపై న్యాయస్థానాల్లో విచారణ జరుగుతున్నప్పుడు తరలిస్తామని చెప్పడం కోర్టు ధిక్కరణ కాదా? రాజధానిని అమరావతిలోనే కొనసాగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు వేటినీ అక్కడి నుంచి తరలించవద్దని హైకోర్టు విస్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు సైతం నిరాకరించినా జగన్ రెడ్డి మొండిగా, మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. అమరావతిపై జగన్ రెడ్డి మొదటీ నుంచీ విషం కక్కుతూనే ఉన్నారు. ఇప్పటివరకు జగన్ రెడ్డి చెప్పిన అధికార వికేంద్రీకరణ అంతా బూటకమని తేటతెల్లమైంది. మూడు రాజధానుల గురించి నిత్యం ప్రచారం చేస్తూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. రాజ్యాంగ సవరణ చేయనిదే మూడు రాజధానులు సాధ్యం కాదని తెలిసి కూడా నాటకాలాడుతున్నారు. జగన్ రెడ్డి సహ నేరస్థుడు విజయసాయిరెడ్డి రాజ్యాంగ సవరణ కోరుతూ రాజ్యసభలో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారు.

గత తెలుగుదేశం ప్రభుత్వం అసెంబ్లీలో 04-09-2019న అమరావతి రాజధానిగా ఏకగ్రీవ తీర్మానం చేసింది. రాజధాని రాష్ట్రానికి నడిబొడ్డులో ఉండాలి, కనీసం 30వేల ఎకరాలు కావాలి, 13 జిల్లాల చిన్న రాష్ట్రం కాబట్టి ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడం ఇష్టం లేక అమరావతి రాజధానిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి ప్రకటన చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మాట తప్పి, మడమ తిప్పి అమరావతి రాజధానిని బలిపీఠం మీద పెట్టారు. రాజధానిలో ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మబలికారు. ప్రస్తుత మంత్రులు సైతం అమరావతిని కొనసాగిస్తామని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. విలువలు, విశ్వసనీయత అర్థాన్ని జగన్ రెడ్డి మార్చేశారు. రాజధాని రైతుల ఉద్యమాన్ని అణచి వేసేందుకు ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. సెక్షన్ 30, సెక్షన్144 విధించి రైతులను స్వేచ్ఛగా తిరనీయకుండా నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేశారు. వేలాదిమంది రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి తప్పుడు కేసులు పెట్టారు. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే కొళ్లు చెల్లిస్తున్నారు. అమరావతి ఉద్యమంలో 270మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు.



మన్నవ సుబ్బారావు

విశాఖలో తన అవినీతి సామ్రాజ్యస్థాపన కోసం అమరావతిని సమాధి చేస్తున్నారు. అమరావతి స్వయం ఆధారిత ప్రాజెక్ట్. 26 జిల్లాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు అందించే పారిశ్రామిక కేంద్రంగా నిలుస్తుందని అందరూ ఆశించారు. కానీ జగన్ రెడ్డి తన శక్తి వంచన లేకుండా అమరావతి రాజధానిని ఎడారిగా మార్చారు. రాజధాని సమస్య కేవలం 29గ్రామాల రైతులదే కాదు.. 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్‌తో ముడిపడి ఉంది. అమరావతి స్మశానంగా మార్చడంతో కొన్ని లక్షల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపో యాయి. రాజధాని అమరావతి నిర్మాణాలు ఆగిపోవడంతో పరిశ్రమలు, నిర్మాణరంగం, రియల్ ఎస్టేట్ ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. జగన్ రెడ్డే ఉద్దేశపూర్వకంగా రాజధాని అంశాన్ని వివాదాస్పదంగా మార్చి పైశాచిక ఆనందం పొందారు. రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించడం మానేసి గత నాలుగున్నరేళ్ల నుంచి పగలు, ప్రతీకారాలతో రాజధానితో పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రాజధానిని మారిస్తే జరిగే నష్టాన్ని ఎవరు భరించాలి? ఇప్పటివరకు అమరావతిలో పెట్టిన పెట్టుబడులు, జరిగిన నిర్మాణాలు నిలిచిపోతే ఎవరు బాధ్యులు? చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి ఎలా జైల్లో నిర్బంధించాలనే ఏకైక అజెండాతో ప్రభుత్వం పనిచేస్తోంది. మూడు రాజధానుల బిల్లు వెనక్కి తీసుకున్నామని సుప్రీం కోర్టుకు చెప్పారు. హైకోర్టును కర్నూలుకు తరలించడం లేదని, అమరావతిలోనే ఉంటుందని కూడా సుప్రీం కోర్టుకు తెలియజేశారు. ఎందుకు విశాఖకు రాజధాని మారుస్తున్నారో, ఎవరిని మభ్యపె ట్టడానికో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

కోర్టులను సైతం ఏమార్చి ఉత్తరాంధ్ర అభివృద్ధి ముసుగులో రాజధానిని విశాఖకు తరలించేం దుకు రంగం సిద్ధం చేస్తున్నారు. విశాఖ పాలనా రాజధాని అని ప్రస్తావించకుండా ఇప్పుడు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కేవలం అది ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే అని పైకి చెబుతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడి ఉన్నాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వామ పక్ష తీవ్రవాద ప్రభావం ఉంది. ఆదివాసీలు కూడా ఎక్కువగా ఉన్నారు. ఉత్తరాంధ్ర సత్వర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులు ఇక్కడికి తరచూ వస్తుంటారు. ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలు ప్రతిరోజూ సమీక్షించాల్సిన అవసరం ఉందని జీవోలో పేర్కొన్నారు. రాయలసీమలో ఇంకా వెనుకబాటుతనం ఉంది. మరి ఆ ప్రాంతాల సంగతేంటి? న్యాయస్థానాల కళ్లుగప్పేలా జీవోలు రూపొందించారు. నాలుగున్నరేళ్లలో ఉత్తరాంధ్రను ఎందుకు అభివృద్ధి చేయలేకపోయారు?

విశాఖ పాలనా రాజధాని అనే పేరుతో దోచుకోవడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. విశాఖ వాసులు ఎవరూ రాజధానిని స్వాగతించడం లేదు. ఇప్పటికే విశాఖలో రూ.40వేల కోట్ల విలువైన భూములు దోచుకున్నారు. గంగవరం పోర్టును అదానీకి కట్టబెట్టి అందులోనూ కమీషన్లు దండుకున్నారు. విజయసాయిరెడ్డికి కాకినాడ పోర్టు, సెజ్ ధారాదత్తం చేశారు. వై.వి.సుబ్బారెడ్డికి విశాఖ మన్యంలో లేటరైట్, బాక్సైట్ మైనింగ్ దోపిడీకి అడ్డగోలుగా అనుమతులిచ్చారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయడం లేదు? బహుదా-నాగావళి-వంశధార-జంఝావతి అనుసంధానం ఏమైంది? ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితుల కోసం నిర్మిస్తామన్న ఆస్పత్రి ఎప్పటికి పూర్తవుతుందో తెలియడం లేదు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం రూ.1,590 కోట్లు ఖర్చు చేయగా, జగన్‌రెడ్డి ఖర్చు చేసింది రూ.498 కోట్లే. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశానికి ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారు. విశాఖ రైల్వే జోన్ ను గాలికొదిలేశారు. కేంద్రం ఇవ్వాల్సిన ఉత్తరాంధ్ర నిధులపై నోరెత్తడం లేదు. భోగాపురం ఎయిర్‌పోర్టు, ట్రైబల్ యూనివర్సిటీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు చేశారు. ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, లూలూ సంస్థలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తుంటే నోరెత్తడం లేదు. విశాఖలో ఏర్పాటు కావాల్సిన పెట్రోలియం యూనివర్శిటీ తరలిపోతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేసి.. ఇప్పుడు ఉతరాంధ్ర అభివృద్ధి అంటూ మభ్య పెడుతున్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో ఇప్పటికే విశాఖను నాశనం చేశారు. రిషికొండలో జరిగే అక్రమ కట్టడాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయి. వాటికి సరైన అనుమతులు కూడా లేవు. దాదాపు రూ.500 కోట్లతో ప్యాలెస్‌లను నిర్మించారు. విశాఖలో రుషికొండపై కడుతోంది సీఎం క్యాంపు ఆఫీసు కాదని... పర్యాటక రిసార్ట్స్ మాత్రమేనని ఇన్నాళ్లూ ప్రజలను మభ్యపెట్టారు. ఇప్పుడు సీఎం క్యాంపు ఆఫీసు, వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల కోసం భవనాలు చూడాలని కమిటీ పేరుతో నాటకాలు ఆడుతున్నారు. విశాఖలో మంత్రులు, అధికారులకు తాత్కాలిక వసతి, అమరావతి నుంచి విశాఖకు రాకపోకలకయ్యే రవాణ ఖర్చుల రూపంలో రూ.కోట్లలో ప్రజాధనాన్ని ఖర్చుపెడుతున్నారు. వైసీపీ ప్రభుత్వానికి జవాబుదారీతనం, బాధ్యత లేకుండా పోయింది. ప్రజలిచ్చిన అధికారం పిచ్చివాడి చేతిలో రాయిలా మారింది.

న్యాయస్థానాల తీర్పును గౌరవించకుండా రాజధాని విశాఖకు తరలిస్తామనే ప్రకటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి. మూడు రాజధానుల ముసుగులో జగన్ రెడ్డి చేస్తున్న వికృత చేష్టలు, కుట్రలు, కుతంత్రాలు దేశవ్యాప్తంగా బహిర్గతమయ్యాయి. ఒకవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజకీయ సంక్షోభాలతో అధికారం చేజారిపోతుందనే అభద్రతాభావంతో ముఖ్యమంత్రి ఉన్నారు. చంద్రబాబుపై నమోదు చేసిన అక్రమ కేసు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే విశాఖ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారు. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటూ మొసలికన్నీరు కారుస్తున్నారు. రాజధానిపై జగన్ రెడ్డి కపట నాటకాలు కప్పిపెట్టాలి. ఇప్పటికే స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బలిచేశారు. ఇంకా మీ మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

## నారా భువనేశ్వరితో మాజీ ఎమ్మెల్యే భేటీ...

శ్రీకాళహస్తి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరితో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.వీ నాయుడు శుక్రవారం రాజమండ్రిలో భేటీ అయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉండడం తెలిసిందే. ఈ సందర్భంగా నారా భువనేశ్వరిని కలిసి తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రభుత్వం కక్ష గట్టి అక్రమంగా కేసు పెట్టిందని ఆయన త్వరగా కేసు నుంచి బయటపడతారని వ్యాఖ్యానించారు. ప్రజల్లో టీడీపీ పట్ల సానుభూతి పెరిగిందని, 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అరెస్టుకు నిరసనగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి మంచి స్పందన



వస్తున్నదని వివరించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకుడు భాస్కర్ నాయుడు కూడా నారా భువనేశ్వరిని కలిసి తన సంఘీభావాన్ని తెలిపారు.

## కేసీఆర్‌కు లబ్ధి చేకూరడానికి జగన్ లాలూచీ పడ్డారు

- పల్లా శ్రీనివాసరావు మండిపాటు

విశాఖపట్నం (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ నేతలు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. టీడీపీ కార్యాలయం ఆవరణలో ఆకాశాదీపాలు వదులుతూ టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. "చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేశారు. ప్రజల్లో తీవ్ర ఆవేదన ఉంది. బాబును అరెస్టు చేసి ప్రజల గళాలను అణిచి వేయాలని జగన్ చూస్తున్నారు. కేసీఆర్ కళ్ళలో ఆనందాన్ని జగన్ చూస్తున్నారు.



అందుకే రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోవడం లేదు. తెలంగాణ నుంచి రావాల్సిన రూ.8 వేల కోట్లు విద్యుత్ బకాయిలు మన రాష్ట్రం కోల్పోయింది. ఆ లోటును ప్రజలపై భర్తీ చేయడానికి విద్యుత్ భారాన్ని మోపే దుస్సాహసానికి ఒడిగట్టారు. ఇది కేసీఆర్‌కు లబ్ధి చేకూరడానికి జగన్ ముమ్మాటికీ లాలూచీ పడ్డారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసును వాదించడానికి జగన్ ప్రభుత్వం కోట్ల రూపాయలు లాయర్లకు కట్టబెడుతోంది." అని పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గూడూరు రూరల్‌లో బాబుతో నేను కరపత్రాలు పంపిణి

- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



గూడూరు చైతన్యరథం: గూడూరు రూరల్ మండలం కుందకూరు గ్రామం నందు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు రాజు, కార్యకర్తలతో కలసి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ బాబుతో నేను కరపత్రాలు ఇంటింటికి తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,నాయకులు మల్లికార్జున్ రెడ్డి,పెంచల రెడ్డి,రామలింగా రెడ్డి,వెంకటేశ్వర్లు నాయుడు, ముమ్మడి అమరేంద్ర,పెంచలయ్య, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ప్రత్యర్థులపై కేసులే తప్ప, కరువు బారిన పడిన రైతులగోడు పట్టదా?

అన్నదాతల అభ్యున్నతికి భారీగా నిధులు వెచ్చిస్తున్నామంటూ ఆర్భాటపు ప్రకటనలు. వ్యవసాయంపై అపరా ప్రేమ వున్న ప్రభుత్వం మాది. రైతులపై మమకారం, బాధ్యతతో పథకాలు అమలు చేస్తున్నాం అంటూ గొప్పలకు ఏమి కొదవరానివ్వరు. మీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్కటంటే ఒక్క కరువు మండలం ప్రకటించాల్సిన అవసరం రాలేదని, పాలకుడు చిత్త శుద్ధితో పాలిస్తే దేవుడు కరుణిస్తాదని, నెలకు మూడు వానలు పడతాయని స్తోత్కర్షకాలు వినిపిస్తారు సియం జగన్ రెడ్డి. తన పాలనలో కరువు అనవాళ్లే లేవని, నాలుగేళ్ల పాలనలో కరువు మండలాలే ప్రకటించలేదని గొప్పగా కీర్తించుకొన్నారు కదా? మరి ఇప్పుడు రాష్ట్రం ఎందుకు కరువు కోరల్లో చిక్కుకున్నది? వర్షాలు పడినప్పుడు నీ గొప్ప అయినప్పుడు? వర్షాలు పడనప్పుడు మీకు భాద్యత లేదా? వర్షాలు పడినా పకృతిని కూడా రాజకీయానికి వాడుకోన్న ఘనుడు జగన్ రెడ్డి. నేడు 400 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడాయి. దీనికి ఏమి సమాధానం చెబుతారు? చంద్రబాబు వస్తే కరువు వస్తదని ప్రచారం చేస్తారు కదా వైసిపి నాయకులు? ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు పరిస్థితులకు ఏమి సమాధానం చెబుతారు? రాష్ట్రంలో 679 మండలాలుండగా 400 మండలాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయి. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా పడే ప్రమాదముందని భారత వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ హెచ్చరికలను పట్టించుకోలేదు.వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కరువు కరాళనృత్యం చేస్తోన్నా జగన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, ఎంత సేపు ఏ కేసు పెట్టి చంద్రబాబును అరెస్టు చేద్దామా, ఏ బటన్ నొక్కి ఏ వర్గాన్ని మాయ చేద్దామా, ఏ విధంగా దొంగ ఓట్లు చేర్పించి, ప్రతిపక్షాల ఓట్లను తొలగిద్దామా? అబద్దాలతో ప్రజల్ని ఏ విధంగాప్రజలను మోసం చేద్దామా అన్న ద్యాస తప్ప కరువు కోరల్లో చిక్కిన రైతులను ఏ విధంగా ఆదు కొందామా అన్న ఆలోచన లేదు ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి లేదు. వర్షాభావంతో వేసిన ఖరీఫ్ పంటలు కళ్ళ ముందే ఎండిపోయాయని రైతులు ఘోషిస్తున్నా ప్రభుత్వానికి వినపడటం లేదు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు కనీసం భరోసా కల్పించే దిక్కు కూడా లేదు. పంటనష్టం అంచనా వేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దారుణం. వర్షాలు కురవక పంటలు ఎండి పోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మరి కొంతమంది రైతులు ఎండిన పంటను పశువుల మేతకు వదిలేస్తున్నారు. పంటల కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక పిల్లాపాపలతో సుదూర ప్రాంతాలకు వలస బాట పడుతున్నారు.

ఈ ఏడాది కరువు అన్నదాతను దారుణంగా దెబ్బతీసింది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సాధారణ సాగు విస్తీర్ణంలో 25 లక్షల ఎకరాలు బీడు పడ్డట్లు సమాచారం. వర్షాభావం వలన మెట్ట సేద్యం బాగా తగ్గింది.రాష్ట్రంలో 86లక్షల ఎకరాలకు గానూ దాదాపు 60లక్షల ఎకరాల్లో పంటలు వేయగా, వేసిన పంటలకు కూడా ఎండిపోయి నష్టం జరిగింది. సెప్టెంబర్‌లో అడపాదడపా కొన్ని చోట్ల వానలు పడ్డప్పటికీ అదను తప్పడంతో సాగుకు అంతగా ఉపయోగపడలేదు. ఎండుతున్న పంటలకు కాస్త ఊపిరి పోసాయి. ఖరీఫ్‌లో 86లక్షల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా 60.22లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు వేశారు. దాదాపు ఒక వంతు వ్యవసాయ భూమి 30శాతం పంటల్లేక ఖాళీ పడివున్నది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఖరీఫ్ పంటల సాగు27 శాతం తగ్గినట్లు సమాచారం. ఖరీఫ్‌లో ఇంత భారీ విస్తీర్ణం సాగు తగ్గడం ఎన్నడూ లేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్‌లో వరి సాధారణ విస్తీర్ణం 38లక్షల ఎకరాలుకాగా 32.16 లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు వేసినట్లు సమాచారం.రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. దీంతో దాదాపు 15లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గనున్నది. కృష్ణా -గోదావరి డెల్టా ప్రాంతంలోనూ 100 శాతం నాట్లు పడిన దాఖలాలు లేవు. వేరుశనగ, ఇతర నూనెగింజలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, చివరికి పత్తి సాగు తగ్గింది, పత్తి సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు ఉండగా ఈ ఏడాది 10.17 లక్షల ఎకరాల్లోనే వేశారు. అయిదు లక్షల ఎకరాలకుపైగా పత్తిసాగు తగ్గింది. రాష్ట్ర వ్యాప్తంగా వేరుశనగ సాగు మునుపెన్నడూ లేని విధంగా దెబ్బతిన్నది. వేరుశనగ మొత్తం 17-96 లక్షల ఎకరాలు ఉంటే అందులో 16 లక్షల ఎకరాల్లో వేరుశనగ వేస్తారు. వరస నష్టాలతో ఈ ఏడాది సాగు గణనీయంగా తగ్గిపోయి 6.37 లక్షల ఎకరాల్లోనే విత్తనం పడింది. రాయలసీమలో సాగైన వేరుశనగ చాలా ప్రాంతాల్లో నూటికి నూరు శాతం దెబ్బతింది. పంట చేతికొచ్చే పరిస్థితి లేదు. రైతులు పెట్టిన పెట్టుబడులు పూర్తిగా నష్టపోవాల్సిందే. సీమ జిల్లాల్లో వేరుశనగ తర్వాత మొక్కజొన్న బాగా దెబ్బతింది. రాయల సీమ, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో పత్తి, కంది, మిర్చి పంటలకు బాగా దెబ్బతిన్నాయి. వున్న పంటలు కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల దిగుబడులు కష్టమే అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆహార,నూనె గింజల పంటల ఉత్పత్తి భారీగా తగ్గుతుందనే ఆందోళన వుంది. కృష్ణా నదిలో నీటి నిల్వలు లేనందున కృష్ణా డెల్టాకు నీరిచ్చేందుకు రెండేళ్లుగా ముట్టుకొని పట్టిసీమ ఎత్తిపోతల నుంచి ప్రకాశం బ్యారేజీకి గోదావరి జలాలను తరలిస్తున్నది ప్రభుత్వం.పట్టి సీమను వట్టి సీమగా వెటకారం చేసిన ప్రబుద్ధులకు నేడు ఆ పట్టిసీమే దిక్కు అయింది. అక్టోబర్ ముగుస్తున్నా కరువు మండలాల గుర్తింపు, అత్యవసర ప్రణాళికలు, వ్యవసాయ రుణాల వాయిదా, కొత్త రుణాల వంటి సహాయక చర్యలపై ప్రభుత్వంలో స్పందన లేదు. ఈ మధ్య నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు కేసులపై చర్చ, ముఖ్యమంత్రికి భజన తప్ప కరువుపై కనీస మాత్రం చర్చ చేయలేదంటే కష్టాల్లో వున్నరైతాంగంపై ఈ ప్రభుత్వానికి వున్న ప్రేమ ఎటువంటిదో అర్థం అవుతుంది .

ఎండ తీవ్రత పెరగడంతో తెగుళ్ల బారిన పడి ప్రస్తుతం సాగులో ఉన్న మెట్ట పంటలు చేతికొస్తాయన్న నమ్మకం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ ప్రభావం కొనసాగుతున్నా ప్రత్యామ్నాయ పంటల సాగుకు రాయితీ విత్తనాల పంపిణీ కి ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికా సిద్ధం చెయ్యలేదు. ఖరీఫ్ సీజన్ ముగిసిపోయి, నైరుతి రుతుపవనాలు కూడా తిరోగమనం బాట పట్టాయి. ఖరీఫ్ ముగిసినా వర్షాలు లేక రైతు లోకం ఆందోళన చెందుతుంటే వర్షా భావ పరిస్థితులను కనీసం సమీక్ష చెయ్య లేదు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.అన్న దాతలు ఎలా బ్రతకాలని ఆందోళన చెందుతూ, కళ్ల నిండా నీళ్లు నింపుకొని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌కి ఖరీఫ్ ప్రధానమైనది కావడంతో ఎలా బ్రతకాలని ఆందోళన చెందుతున్నారు. గతేడాది అనుకూలంగా వర్షాలు పడినా ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణంలో ఆరు లక్షల ఎకరాల్లో విత్తనం పడక బీడు పడ్డాయి భూములు. ఖరీఫ్-రబీలలో పది లక్షల ఎకరాల్లో పంటలు వెయ్యలేదు. వాతావరణం అనుకూలంగా వున్న సమయంలో సాగు విస్తీర్ణం ఆ విదంగా పడిపోతే ఈ ఏడాది వర్షాభావం వల్ల ఎన్ని లక్షల ఎకరాలు బీడు భూములుగా మారనున్నాయో చెప్పలేము. వర్షా భావ పరిస్థితులను అంచనావేసి కనీసం రైతులకు ఏమి చెయ్యాలో సమీక్ష చెయ్యలేదు ప్రభుత్వం. గత ఏడాది విస్తీర్ణం గణనీయంగా తగ్గినా దానికి కారణాలు అన్వేషించలేదు. వర్షాభావం వ్యవసాయ రంగంలో ప్రమాదఘంటికలు మోగిస్తున్నా. రాజకీయ ప్రణాళికాలే తప్ప రైతు ప్రణాళికలు తెలియవు జగన్ రెడ్డికి. వర్షాభావాన్ని ఎదుర్కొని రైతులను అదుకొనేందుకు సన్నద్ధతపై దృష్టి పెట్టి రైతన్నను రక్షించే కార్యక్రమం చేపట్టకుండా రానున్న ఎన్నికల్లో తనను రక్షించుకొనే కార్యక్రమాలు చేపడుతున్నారు. వర్షాభావ పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం అంతగా ప్రాధాన్యత ఇచ్చినట్లు కనపడటం లేదు.

విద్యుత్ కోతలతో బోర్ల కింద పంటలూ ఎండిపోతున్నాయి. ఉత్తరాంధ్రాలో సాగు ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడింది. వర్షాలు లేక పంటలు దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు అంతా వృథా అయి రైతు దివాళా తీసే పరిస్థితి. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తాయి. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను సమాయత్తం చేస్తాయి.

పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర ప్రయోజనాలు రైతులకు అందాలంటే ఇ-క్రాప్‌లో నమోదు తప్పనిసరి. టెక్నికల్ సమస్యల పేరుతో ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఈ ఏడాది కరువు ప్రాంతాల్లో 20శాతం మాత్రమే ఇ-క్రాప్ నమోదైనట్లు సమాచారం. ఇదే పద్ధతి కొనసాగితే రైతు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి. డ్రైస్పెల్‌ను కాకుండా కేవలం ఒకటి రెండు రోజులు కురిసిన భారీ వర్షపాతాన్ని చూపి కరువును గుర్తించడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా రాష్ట్రంలో కరువు పరిస్థితులపై వెంటనే సమీక్షించి ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించాలి. కరువును ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. వ్యవసాయ పంట రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీలు మాఫీ చేయడం, కరువు నివారణ చర్యలు చేపట్టడం, కరువు సహాయం కోసం కేంద్రప్రభుత్వం పైనా ఒత్తిడి తీసుకురావాలి. కేంద్రప్రభుత్వం కరువు పరిశీలనా బృందాలను పంపి రైతులను ఆదుకునేందుకు తోడ్పాటు నందించాలి. రాష్ట్ర ప్రభుత్వం కరువుపై మీన మేషాలు లెక్కించడం మానండి. అట్లాగే కృష్ణా జలాలపై బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుకు తూట్లు పొడుస్తూ కృష్ణా జలాల్లో సగం వాటా తమకే అని కెసిఆర్ వాదించినప్పుడు జగన్ ధీటుగా జవాబు చెప్పి వుంటే రాష్ట్ర రైతాంగానికి బరోసా కల్పించిన నట్లు ఉండేది. ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో మట్టి కొట్టే విధంగా కెసిఆర్ దుర్మార్గంగా మాట్లాడినా, ఏపీ సీయం జగన్ కానీ, మంత్రులు కానీ నోరు మేదపలేదు. రాష్ట్ర ప్రయోజనాలు, హక్కులు కాపాడాల్సిన స్థానంలో వుండి ప్రధాన మంత్రికి, కేంద్ర జలశక్తి మంత్రికి మొక్కుబడి లేఖలు చేతులు దులుపుకొన్నారు.మరి రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు కాపాడటానికి ఎందుకు భయపడుతున్నారో అర్ధం కావడం లేదు. తన కేసుల కోసం కేంద్రంతో, తన అస్తుల కోసం కేసీఆర్‌తో అన్ని విషయాల్లో సర్దుకు పోవడమే పనిగా పెట్టుకొన్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా పోరాట పటిమ కనపర్చడం లేదు జగన్ రెడ్డి. రాజకీయ ప్రయోజనాల కోసం కెసిఆర్ తో జగన్ జతకట్టిన నాడే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు పెనుప్రమాదంలో పడ్డాయని అందరు అభిప్రాయం పడ్డారు. మొదటినుండి ఆంధ్రప్రదేశ్ పై అక్రోసిస్తున్న వ్యక్తి కెసిఆర్,ఆంధ్రాఅన్న పదం మీదనే విషం చిమ్మిన వ్యక్తి. నమ్మదగ్గ రాజకీయ నాయకుడు కాదు కెసిఆర్. గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలిగొండ, వంటి ప్రాజెక్టులన్నీ కృష్ణా పరీవాహక ప్రాంత పరిధిలో లేవని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కి ఫిర్యాదు చేసిన వ్యక్తి కెసిఆర్. కావునా జలవనరులు పరిరక్షించి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలోజగన్ ప్రభుత్వం మెతక వైఖరి అవలంభిస్తుంది.రాష్ట్ర ప్రయోజనాలకు ఇంత పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంటే డిల్లీ వెళ్ళి ప్రధానిని, జలశక్తి మంత్రిని ఎందుకు కలవడం లేదు. రాష్ట్రానికి వున్న న్యాయ బద్ధమైన హక్కులను,బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన హక్కులను అపెక్స్ కౌన్సిల్ లో చేసుకొన్న ఒప్పందాన్ని రక్షించాల్సిన భాద్యత జగన్ ప్రభుత్వంపై వుంది.

## చంద్రబాబును రాజకీయ కుట్రతోనే వైసీపీ ప్రభుత్వం జైలులో పెట్టింది



మంగళగిరి చైతన్యరథం: చంద్రబాబును రాజకీయ కుట్రతోనే వైసీపీ ప్రభుత్వం జైలులో పెట్టిందని మంగళగిరిలోని 4,5 వార్డులో ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.... నారా చంద్రబాబునాయుడు అరెస్టుతో రాష్ట్రమంతా అట్టుడికుతోందని, ఆయన వెంటే మేమంతా అని సామాన్య ప్రజలు సైతం అయనకు మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధిని గాలికొదిలేసి అరాచకరం, రౌడీయిజం, గుండాయిజం పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. అంతటితో ఆగకుండా పేదల ఆస్తులు, స్థలాలను సైతం వదలకుండా అక్రమించుకోవడమే వైసిపి నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి గల్లంతే అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాద దుర్గారావు, రాష్ట్ర సాధికార సమితి( కృష్ణ బలిజ) సమితి సభ్యుడు అన్నం నాగబాబు, ఐదవ వార్డ్ పార్టీ అధ్యక్షుడు జొన్నాదుల వెంకట రామాంజనేయులు, తెలుగు యువత నాయకులు బండారు మణికంఠ, మన్నూరి ఏసుబాబు, పల్లా శంకర్, చెన్నూరు వెంకటాద్రి , ఎర్రబోలు శివ , తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతల వల్ల ఎండుతున్న పంటలు

### పురుగు మందు డబ్బాలు చేతపట్టుకుని రైతుల ఆందోళన



పల్నాడు (చైతన్యరథం): రైతుల ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి జగన్.. తమ కష్టాలను పట్టించుకోవటం లేదని రైతులు వాపోయారు. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం శివాపురం తండాలో రైతులు పంట పొలాల్లో ఆందోళనకు దిగారు. పురుగు మందు డబ్బాలు చేతపట్టుకుని ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కోతల వల్ల పంటలకు సాగునీరు అందివ్వలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరునీటిపై ఆధారపడి పంటలు సాగు చేసుకుంటున్నామని.. నీరు అందకపోవటంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. రైతులకు సకాలంలో విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. విద్యుత్‌ను అందించి మాట నిలబెట్టుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం సాగునీరు విడుదల చేయడం లేదని.. కనీసం కరెంట్ కోతలైనా లేకుండా చూడాలని కోరారు. వేల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నామని.. పంటలు ఎండిపోతే తమకు మరణమే దిక్కని పురుగు మందు డబ్బాలు చేతపట్టుకుని అందోళనకు దిగారు.

# నవగ్రహ శాంతి హోమం తలపెట్టిన జ్యోతుల నవీన్

- 9వ రోజు నవగ్రహ శాంతి హోమం నిర్వహించిన పీఏ ప్రసాద్ సురేఖ దంపతులు
- నేడు తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమం
- ముగింపు సందర్భంగా పూర్ణాహుతి పాల్గొననున్న టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ దంపతులు



**జగ్గంపేట (చైతన్యరథం) :** రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హెూమం 9వ రోజు నెహ్రూ పిఏ ప్రసాద్, సురేఖ దంపతులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ న్యాయపోరాటం, ధర్మపోరాటంతో పాటు భగవంతుడి ఆశీస్సులతో చంద్రబాబు సత్యశీలుడుగా కడిగిన ముత్యంల బయటికి రావాలని అయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించి రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని ఈ నవగ్రహ శాంతి హోమం తొమ్మిది రోజుల పాటు తొమ్మిది జంటలతో ఘనంగా నిర్వహించుకున్నామని ఈనెల 21 తేదీ శనివారం నాడు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులతో పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కావున భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని యాగం ప్రతిఫలం పొందాలని తీర్థప్రసాదాలు స్వీకరించా లని నెహ్రు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పల రాజు, మారిశెట్టి భద్రం, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, రేఖ బుల్లి రాజు, బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, కుంచే తాతాజీ, వేములకొండ జోగారావు, సుంకవిల్లి సత్యనారాయణ, దేగల సత్తిబాబు, పాలచర్ల సత్యనారాయణ, మానేపల్లి సాయి, సాంబత్తుల చంద్రశేఖర్, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, పాకలపాటి రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో
## బాబుతోనేను, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాలు

**- టీడీపీ ఇంచార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి**

**జమ్మలమడుగు (చైతన్యరథం) :** మున్సిపాలిటీ పరిధిలోని భాగ్య నగర్ కాలనీలో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలలో నాలుగు సార్లు కరెంట్ బిల్లులు, 8 సార్లు బస్సు చార్జీలు పెంచి పేద మధ్యతరగతి వాళ్ళని ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మభ్యపెడుతున్నారన్నారు.టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ పేదలను సంపన్నులు చేయడమే టీడీపీ ఉద్దేశమన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బాల పుల్లారెడ్డి,గౌస్ మోదిన్,మున్నా,అన్వర్ భాష,నజీర్,నాగూర్ భాష, షేక్షావలి, నజీర్ భాష, ఎం ఎం భాష, వెంకటరెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, హనీఫ్, ఖాదర్,విజయ్ మోహన్ రెడ్డి,నాగరాజు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



# అర్ధనగ్న ప్రదర్శనతో టీడీపీ నాయకులు నిరసన



**బొప్పెళ్ల (చైతన్యరథం) :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైకాపా ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా బొప్పెల్లలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గురువారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. బ్రిటీష్ కాలంలో రాయలసీమలో అమలైన పాలెగాళ్ళ రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రమంతా అమలు చేస్తున్నారని వారు అన్నారు. గాంధీజీ తీసుకొచ్చిన స్వాతంత్రాన్ని, అంబేద్కర్ ఈ దేశానికి ప్రసాదించిన రాజ్యాంగాన్ని, వైకాపా ప్రభుత్వం, నాయకులు అవమానిస్తున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాలెగాళ్ల రాజ్యం పోయి ప్రజాస్వామ్య రాజ్యం రావాలని కోరుతూ మహాత్మా గాంధీజీ విగ్రహానికి తెదేపా మండల అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సైకో పోవాలి సైకిల్ రావాలి, అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలి, న్యాయవ్యవస్థ చంద్రబాబుకు న్యాయం చేయాలి అంటూ నినాదాలతో హెూరెత్తించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట, వెస్ట్ మాధవరం గ్రామాలలో ప్రజా చైతన్య కార్యక్రమం

**- నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్**

**తిరువూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్, రిమాండ్ చేయడంపై రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్ అధ్వర్యంలో, 10 వ క్లస్టర్ ఇంచార్జి గద్దె కృష్ణారెడ్డి అధ్యక్షతన, కుమ్మరికుంట గ్రామం, మరియు వెస్ట్ మాధవరం గ్రామలలో 42 యూనిట్ పరిధిలో వున్న బూత్ ఇంచార్జిలతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి 'బాబుతో నేను' అనే కార్యక్రమం ద్వారా బాబు అక్రమ అరెస్ట్ ను వివరిస్తూ, చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ పనితీరును తెలియజేస్తూ, మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజా చైతన్య సభలో దేవదత్ మాట్లాడుతూ.. ఒక్క అవకాశమని మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి, మళ్ళీ కొత్త మోసంతో వై ఏపీ నీడ్ జగన్ (ఎందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి జగన్ అవసరం) వస్తున్నాడు. జగన్ ఎందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనే దానికన్నా.. జగన్ ఈ రాష్ట్రానికి వద్దు అని చెప్పటానికి కోకొల్లలగా కారణాలు వున్నాయని దేవదత్ అన్నారు. మద్యపానం నిషేదిస్తాను అని, మాట తప్పి, మడం తిప్పి నందుకా? ప్రతీ జనవరి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాను అని చెప్పి మాట తప్పి నందుకా? ప్రతీ చదువుకొనే బిడ్డకు మాట తప్పకుండా అమ్మఒడి, విద్యా దీవన, వసతి దీవన ఇవ్వనందుకా? పెన్షన్ 3000 పెంచుతాను అని పెంచనందుకా? ఉద్యోగులకు వారంలో సీపీయస్ రద్దు చేస్తాను అని మాట తప్పినందుకా? ఉద్యోగులకు ఒకటవ తారీకున జీతాలు ఇవ్వనందుకా..? ఉన్నత చదువులు చదువుకున్న యువతకు వాలంటీర్ ఉద్యోగాలు ద్వారా నెలకు 5000 రూపాయలు, అంటే రోజుకు 166.66 రూపాయలు ఇస్తునందుకా? విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచినందుకా పోలవరం పూర్తి చేస్తాను అని మాట తప్పినందుకా? కొత్త పరిశ్రమలు తీసుకురాక పోగా, వున్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరిమి వేసినందుకా? 25 లక్షల ఇల్లు కడతాను అని మాట తప్పినందుకా? మళ్ళీ రాష్ట్రంలో వున్న సహజ సంపదను దోచుకొని, దాచుకోవటానికా? రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడిపిస్తునందుకా? ఇలా చెప్పుకుంటూ వెళ్తే కోకొల్లలని దేవదత్ ఆరోపించారు. ఇందుకా ఈ రాష్ట్రానికి జగన్ అవసరం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల గ్రామం లో మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి , మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు , చిన్నమనేని శ్రీనివాసరావు , భీమాల నాగేశ్వరరావు, గుగ్గులోతు చంద్రు నాయక్ , షేక్ మొహిద్దిన్ , భూక్యా గన్య, గుగ్గులోతు జమల, గుగ్గులోతు శంకం, భూక్యా దంజా , భూక్యా లాలూ , భూక్యా లచ్చు , ఈస్ట్ మాధవరం గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షులు కుకలకుంట్ల రామకృష్ణ , కోమటి వెంకటేశ్వర రావు, నీలపాల వెంకటేశ్వర రావు, నీలపాల గోపీ, కర్రీ గోపి, కుక్కల సత్యం, నీలపాల జమలారావు , కోమటి రాము, కూకలకుంట్ల సత్యేంద్ర కుమార్ , నీలపాల వెంకట నరసయ్య, చింతరాల చిట్టి బాబు, గొర్ల రమేష్ రెడ్డి, మందం కన్నయ్య, కూకలకుంట్ల అప్పారావు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలంతా సైకిల్ ఎక్కాలి... సైకోను తొక్కాలి



**- తెలుగుదేశం నాయకుల వినూత్న నిరసన**

**గుమ్మిలేరు (చైతన్యరథం) :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైకాపా ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులకు నిరసనగా ఆలమూరు మండల తెలుగుదేశం నాయకులు శుక్రవారం గుమ్మిలేరులో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులంతా బస్టాండ్ సెంటర్లో ఒంటి కాలిపై నిల్చుని వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి, అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలి అని నినాదాలు చేశారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన ప్రత్యేక హెూదా సాధన, పోలవరం పూర్తి ,సిపిఎస్ రద్దు, అమరావతి నిర్మాణం, జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల వంటి ముఖ్యమైన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని, రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా పక్కన పెట్టి అరాచకాలు ,అక్రమ కేసులతో ప్రతిపక్ష నాయకులను హింసిస్తూ పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా సైకిల్ ఎక్కాలని, సైకోను తొక్కాలని తెలుగుదేశం నాయకులు నినాదాలు చేశారు. అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ ప్రభుత్వం రైతు దగా ప్రభుత్వం : పార్థసారథి

**- వేరుశనగ, కంది పొలాలను పరిశీలించిన పార్థసారథి**

**పెనుకొండ (చైతన్యరథం):** నియోజకవర్గం రుద్ద మండలంలోని ఎం కొత్తపల్లి గౌరాజీపల్లి తీవ్ర వర్షాభావంతో ఎండిపోయిన పంటలను పరిశీలించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ బీకే.పార్థసారథి పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై మండిపడ్డారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వేరుశనగ పంట, కంది పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ఇచ్చి రైతులను ఆదుకున్న ఘనత చంద్రబాబు నాయుడు గారిని తెలియజేశారు కానీ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఇన్సూరెన్స్ కానీ ఇన్పుట్ సబ్సిడీ కానీ ఇచ్చి రైతులను ఆదుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని హెచ్చరించారు. ఇది రైతు ప్రభుత్వం కాదు, రైతుభక్షక ప్రభుత్వమని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### జగన్‌రెడ్డి పాలనలో మంచినీళ్ళు దొరకని ఊళ్ళు ఉన్నాయెమో కాని..

# మద్యం దొరకని గ్రామాల్లేవు : చేజర్ల



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో మంచినీళ్ళు దొరకని గ్రామాలు ఉన్నాయేమో గానీ, మద్యం దొరకని గ్రామాలు లేవని నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి విమర్శించారు. నెల్లూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతోంది అని,దీని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, తనుకు ప్రభుత్వ ఆదాయం కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమని, కావున నేను అధికారంలోకి వచ్చిన వెంటనే దశల వారీగా మద్య నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి, దశల వారీగా మద్య నిషేధం చేయడం మాని, దశల వారీగా మద్యాన్ని గ్రామాలకు కూడా విస్తరించారు. వైసీపీ పాలనలో మంచినీళ్ళ దొరకని గ్రామాలు ఉన్నాయేమో గానీ, మద్యం దొరకని గ్రామాలు లేవు. ప్రైవేట్ వ్యక్తుల చేతిలో మద్యం దుకాణాలు ఉంటే, వారు లాభాపేక్ష కోసం, విక్రయాలను పెంచుకోవడం కోసం బెల్టు షాపులు ఏర్పాటు చేస్తారని, అదే ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపితే బెల్టు షాపులు ఉండవని,అందుకే ప్రభుత్వమే మద్యం షాపులను నడపాలని ప్రభుత్వం నిర్ణయించిందని జగన్ మోహన్ రెడ్డి గొప్పగా చెప్పారు. అయితే నేడు ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడుపుతుండగా, ఊరు,వాడా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి.

అంతే కాకుండా గతంలో గ్రామాల్లో ఎక్కడో ఒక చోట బెల్ట్ షాపులు ఉంటే, నేడు ప్రతి విధి లోనూ ఉన్నాయని చేజర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా వైసీపీ పాలనలో మొబైల్ బెల్ట్ షాపులు కూడా వచ్చాయి. ఫోన్ కొడితే ఇంటికే మద్యం సీసాలు వస్తున్నాయి. గతంలో ఫోన్ కొడితే ఇంటికి ఆహారం వచ్చేది. నేడు వైసీపీ పాలనలో మద్యం సీసాలు కూడా వస్తున్నాయన్నారు. బెల్ట్ షాపులు నిర్మూలన కొరకే, మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని చెప్పిన ప్రభుత్వం, నేడు విచ్చల విడిగా పుట్టు కొస్తున్న బెల్ట్ షాపులుకు ఏమీ సమాధానం చెపుతుంది. వైసీపీ నాయకుల ప్రోద్బలంతోనే నేడు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాసిరకం మద్యం వలన రోజు కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

ఈ మద్యం త్రాగి చిన్న వయసు లోనే చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దాని వలన కుటుంబ సభ్యులను కోల్పోయి చాలా పేద కుటుంబాలు అనాథలుగా మిగిలి పోతున్నారన్నారు. మా జగన్ మోహన్ రెడ్డి మాట తప్పరు, మడమ తిప్పరు అని వైసీపీ నాయకులు గొప్పగా చెప్తారు. మద్యం నిషేధం చేస్తానని చెప్పి చెయ్యకుండా జగన్ మోహన్ రెడ్డి మాట తప్పలేదా! ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం మద్య నిషేదం సంగతి దేవుడెరుగు, కనీసం బెల్ట్ షాపులు అయినా నిర్మూలించాలని డిమాండ్ చేస్తున్నామని చేజర్ల అన్నారు.

## బలహీన వర్గాలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ : బికె. పార్థసారథి

సత్యసాయి (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో అధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పరిటాల సునీత అధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి గర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరైన సత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి అనంతరం పార్థసారథి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం వచ్చిందంటే దానికి కారణం తెలుగుదేశంపార్టీ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ఘనత అని కొనియాడుతూ చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని అదే తరుణంలో బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీల బతుకుల మార్చిన ఘనత చంద్రబాబునాయుడుదని, వైసీపీ అధికారం లోకి వచ్చిన తర్వాత బడుగుబలహీన వర్గాలను హింసిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అటువంటి తరుణంలో మనం టీడీపీకి చంద్రబాబునాయుడుకి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని... తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే మన బతుకులు మారుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూలనాగరాజు, సత్యసాయి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మానవ రూపంలోని రాక్షసుడు జగన్ రెడ్డి



- ప్రత్యర్థుల్ని హింసించి ఆనందించే క్రూరమనస్తత్వం
- పామర్రులో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమం

పామర్రు : (చైతన్యరథం): కథల్లో చదువుకున్న రాక్షసులకు, ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్ రెడ్డికి ఏమాత్రం తేడా లేదు. ప్రజల్ని, ప్రత్యర్థుల్ని వేధించి, హింసించి నాడు రాక్షసులు ఆనందిస్తే, నేడు జగన్ రెడ్డి అంతకు మించిన క్రూరత్వంతో వ్యవహరిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడని పామర్రు ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం మర్రివాడ, తాడంకి గ్రామాలలో "బాబుతో నేను" కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుపై కేసు నమోదు చేయడం తప్ప, ఒక్క కేసులో కూడా రూపాయి చంద్రబాబుకు చేరిందనడానికి ఆధారం చూపలేకపోయారు. నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధిని ప్రశ్నార్థకం చేసి, కేవలం టీడీపీ శ్రేణుల్ని హింసించడం, తెలుగుదేశం పార్టీ నాయకుల్ని ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా నడుచుకున్నారు. ఇప్పుడు ఏమీ లేని కేసులో చంద్రబాబును అరెస్టు చేసి, ఆయన ఆరోగ్యంపై డాక్టర్లు ఇచ్చిన నివేదికలను కూడా దాచిపెట్టి పైశాచిక అనందం పొందుతున్నారు. కుట్రలు చేసే జగన్ రెడ్డికి ప్రజలంతా కలిసి కట్టుబట్టలతో రాష్ట్రం నుండి తరిమికొట్టడం తథ్యమని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ న్యాయానికి సంకెళ్లు విప్పమ్మ

- విశాఖలో తెలుగు మహిళల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు



విశాఖ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల నుంచి క్షేమంగా బయటపడాలని కోరుతూ విశాఖ పట్నం తెలుగు మహిళ అధ్యక్షురాలు అనంతలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు మహిళలు "దుర్గమ్మ న్యాయానికి సంకెళ్లు విప్పమ్మ ..."అనే కార్యక్రమం నిర్వహించారు. కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి లలితా సహస్రనామం పారాయణం చేశారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని, మూలా నక్షత్రంలో అమ్మవారని పూజిస్తే కోనిన కోరికలు త్వరగా నేరవేరతాయని, ఆయురారోగ్యాలతో మచ్చలేని చంద్రుడు వలే బయటకు రావాలని అమ్మవారికి పూజలు చేశారు. దుర్మార్గడి పాలను నుంచి విముక్తి కలగాలని, న్యాయానికి సంకెళ్లు విప్పమని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, రాగిణి, వేణు, సుజాత, కేదార్ లక్ష్మి, జ్యోతి, పద్మ, రాజ్యలక్ష్మి, రమాదేవి, కొండమ్మ, ప్రమీలారావు, అప్పల నరసమ్మ, నురి, దనలక్ష్మి, ఎమ్.రమణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ తూర్పు డెల్టా లో ఎండిపోతున్న వరి పంటను కాపాడాలి



- రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్రరైతు, నీటి సంఘాల నేతలు
- విజయవాడ సర్కిల్ డిప్యూటీ ఎస్.ఈని కలిసి వినతిపత్రం అందజేత

విజయవాడ (చైతన్యరథం): కృష్ణ తూర్పు డెల్టాలో సాగునీటి సరఫరాను పెంచి ఎండిపోతున్న వరి పంటలను వెంటనే కాపాడాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అక్కి వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కృష్ణ డెల్టా లో కృష్ణ తూర్పు డెల్టా కె. ఈ. బి కాలువ కింద అవనిగడ్డ నియోజకవర్గం లోని నాగాయలంక, కోడూరు ప్రాంతంలో సాగునీరు అందక వరి పంట ఎండిపోతున్న నేపథ్యంలో, గన్నవరం నియోజకవర్గం ఏలూరు కాలవ కింద వీరవల్లి,అరుగొలను, కాకులపాడు చానల్స్ కింద ఆయకట్టులో పొట్ట మీద ఉన్న వరి పంట ఎండిపోతున్న నేపథ్యంలో ఈ రెండు ప్రాంతాల రైతులతో ఎండిపోయిన వరి దుబ్బులను ఈరోజు ఉదయం విజయవాడలోని ఇరిగేషన్ కాంపౌండ్ లోని సర్కిల్ ఆఫీసులో సూపరింటెండెంట్ ఇంజనీర్ అందుబాటులో లేకపోవటంతో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు ఎదుట ప్రదర్శించి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. అనంతరం విజయవాడ నుంచి రైతు నేతలు అక్కి వెంకట గోపాలకృష్ణారావు, కుర్రా నరేంద్ర మాట్లాడుతూ కే.ఈ.బి కాలువ కింద లక్షా నలభై వేల ఎకరాల ఆయకట్టులో రైతులు వరి పంటను సాగు చేశారని, దీని చివర ఆయకట్టులో ఉన్న నాగాయలంక, కోడూరు ప్రాంతాలలో సాగునీరు అందక పొట్ట దశలో ఉన్న వరి పంట ఇప్పటికే సగం ఎండిపోయిందని,కే.ఈ.బి కాలువకు ప్రస్తుతం ఇస్తున్న ఉన్న డిశ్చార్జ్ 1100 క్యూసెక్కుల నుంచి 1500 క్యూసెక్కుల కి పెంచి నిరాటంకంగా సాగునీరు ఇచ్చి వరి పంటను కాపాడాలని, అట్లాగే ఏలూరు కాలువ కింద కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలో 1,15,000 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారని,దీని కింద వీరవల్లి, అరుగొలను, కాకులు పాడు చానల్స్ కింద సాగునీరు రాక పొట్ట మీద ఉన్న వరి ఇప్పటికే 60% ఏండిపోయిందని, ఏలూరు కాలువ మీద క్రాస్ రెగ్యులేటర్లు లేకపోవడం వల్ల హై లెవెల్ చానల్స్,డీపీల కింద నీరు పారాలంటే ప్రస్తుతం ఇస్తున్న డిశ్చార్జ్ వెయ్యి క్యూసెక్కు ల నుంచి కనీసం 1200 క్యూసెక్కులకు పెంచి చివరి అయికట్టుకు సాగునీరు వెళ్లేలా చర్యలు వెంటనే తీసుకుని ఎండిపోతున్న వరి పంటను కాపాడాలని డిప్యూటీ ఎస్.ఈ ని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు అరెస్టు ముమ్మాటికి కుట్రే : గండి బాబ్జి



విశాఖ (చైతన్యరథం): చంద్రబాబు అరెస్టు ముమ్మాటికి కుట్రేనని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. శుక్రవారం జగదాంబ కూడలిలో దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గండి బాబ్జి నాయకులు కార్యకర్తలు మోకాలు పై కూర్చుని, నల్ల బెలూన్ లు ఎగుర వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ జరిగి 41 రోజులు జరిగిందని, దీనిని వ్యతిరేకిస్తూ వాడ వాడలా నిరసనలు మారుమోగుతున్నాయని అన్నారు.

చంద్రబాబు అరెస్ట్ తో కక్ష సాధింపు జరుగుతోందని అన్నారు. ఎసిబి న్యాయస్థానం చెబితే గాని కనీస సౌకర్యాలు కల్పన జరగ లేదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని ఎప్పుడు ఈ జగన్ కి బుద్ధి చెప్పాలా అని ఎదురు చూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే చంద్రబాబు అక్రమ అరెస్టు

- మండిపడ్డ బొరగం శ్రీనివాసులు

**పోలవరం (చైతన్యరథం):** మాజీమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచడాన్ని ఖండిస్తూ బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరంలో నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు మండిపడ్డారు. బాబుకు తోడుగా మేము సైతం అంటూ సిల్క్ డెవలప్మెంట్ కేసులోని వాస్తవాలు తెలియజేస్తూ రూపొందించిన కరప్రతాలను పంపిణీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనను వివరిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు. చంద్రబాబుకి మద్దతుగా మేమున్నాం అంటూ 9261292612 నెంబర్కు మిస్డకాల్ ద్వారా తమ సంఘీభావాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్ రాక్షస క్రీడకు ఓటు ద్వారానే ముగింపు

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి రాక్షస విధానంతోనే పాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృతమైన రాక్షస క్రీడకు ఓటుద్వారానే ముగింపు పలకాలని శాసనసభ్యులు గద్దె రామోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా 3వ డివిజన్ కామినేని నగర్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి జగన్ ప్రభుత్వ తప్పుడు విధానాలపై ముద్రించిన బాబుతో నేను కరపత్రాలు మరియు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించే పథకాలను వివరిస్తూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ పత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురై ఇబ్బందులు పడుతున్న వాచ్మెన్ పల్లంకుర్తి లక్ష్మణరావుకు గద్దె రామమోహన్ రావు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రగతికోసం అహర్నిశలు పాటుపడిన చంద్రబాబును జగన్ ప్రభుత్వం వేధిస్తుందని, జైల్లో చంద్రబాబుకు అరోగ్య సమస్యలు సృష్టిస్తుందన్నారు. చంద్రబాబుకు అరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, అధికారులు ఇచ్చే మందులతో చంద్రబాబుకు ఉపశమనం లభించడంలేదని, చంద్రబాబు హెల్త్ బులిటెన్ కుటుంబ సభ్యులకు ఎందుకు ఇవ్వడం లేదని గద్దె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళితులను చంపిన వారికి, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసారంగా ములాఖత్లకు అవకాశం ఇచ్చిన అధికారులు చంద్రబాబు విషయంలో మాత్రం ఏకంగా లాయర్ల ములాఖత్ను కూడా తగ్గించారన్నారు.



ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్టు చేస్తున్నారని, జగన్ హిట్లర్ల మించిపోయారని గద్దె అన్నారు. రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని, వారంతా కూడా అధికార పార్టీ బెదిరింపులకు కొంతమేర బయటకు స్పందించక పోయి నప్పటికీ వారి ఓటు ద్వారా చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను కూడా తాము ఈ కార్యక్రమంతో పాటు వివరిస్తున్నామని, భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ పత్రాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు తాడి బాబూరావు, గద్దె రమేష్, ఈశ్వర్ పేరేపి, కొండపనేని శ్రీనివాస్, గుంజా ఏసుబాబు, జెట్టి శివరామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో వచ్చేది చంద్రబాబు పరిపాలన - మాజీమంత్రి గొల్లపల్లి



మామిడి కుదురు (చైతన్యరథం): రాష్ట్రంలో వచ్చేది చంద్రబాబు నాయుడు పరిపాలన అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురు లో బాబుతో నేను కార్యక్రమాన్ని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుఆధ్వర్యంలో నియోజకవర్గం చిటికెన రామ్మోహన్ రావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ల తో కలిసి క్లస్టర్ 10 లో ఇంటింటికి తిరుగుతూ 300 కరపత్రాలను అందజేశారు. అనంతరం కనకదుర్గ అలయంలో చంద్రబాబు ఆరోగ్యం కోసం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు బ్రతికే పరిస్థితి లేదని, మధ్య తరగతి కుటుంబానికి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వ అరాచక పాలనలో ఆర్థికంగా ప్రజలంతా నష్టపోయారని, అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయిపోయాయని మాజీ మంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ సమస్యలను భరించలేక ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి, సామాన్య ప్రజలను నానా హింసలకు గురి చేస్తున్నారని కనీసం వాక్ స్వతంత్రం కూడా లేకుండా పోయిందని గొల్లపల్లి అన్నారు. ప్రభుత్వ దుర్మార్గాలను, ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అమలు కానటువంటి వాగ్దానాలను ఎత్తిచూపుతున్న కారణంగా చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయి 42 రోజులుగా రాజమండ్రి సెంటర్ జైల్లో పెట్టారని ఈ దుర్మార్గాలను రాష్ట్రంలో ప్రజలంతా నిసితంగా పరిశీలిస్తున్నారని, ఈ జగన్మోహన్ రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పడానికి రాష్ట్రంలో ప్రజానీకం సంసిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఈ కార్యక్రమంలోమంగెన భూదేవి, బందెల పద్మ, మటపర్తి లక్ష్మి, రాపాక అరుణ కుమారి, ముస్కుడి ఉషా, మొల్లేటి శ్రీనివాస్, ఈలి శ్రీనివాస్, సూద బాబ్జి, వర్ధినీడి బాబ్జి, అడబాల సాయిబాబా, కదలి కృష్ణమోహన్, బాగంటి స్వామి, తాడి సత్యనారాయణ, కొండా జగదీశ్, గంధం భాస్కరరావు, రాపాక ఆనంద్ కుమార్, కట్టా వెంకటరమణ, చుట్టుగుళ్ల కిషోర్, జాలేం సత్యనారాయణ, మార్లపూడి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా వెళ్ళి అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



- పాల్గొన్న యువనాయకులు బండారు సంజీవ్,ఆకుల రామకృష్ణ

రావులపాలెం (చైతన్యరథం): అక్రమ అరెస్టుతో గత నలభై రెండు రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో వున్న చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం టిడిపి కార్యాలయం నుండి ఊబలంక అంకాలమ్మ అమ్మవారి గుడికి టీడీపీ నాయకుల అద్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో స్థానిక మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుమారుడు సంజీవ్,తెలుగు రైతు నాయకులు ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ దసరా సందర్భంగా చంద్రబాబునాయుడు విడుదల కావాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. జగన్ కక్ష సాధింపే తప్ప కేసులో ఎటువంటి ఆధారాలు లేవని,రాళ్ళ గుట్టలను సైతం సైబరాబాద్ నగరాలుగా నిర్మించే దార్శనికుడుని నాలుగు గోడల మధ్య బంధించారని వాపోయారు. అధారాలు లేకపోయినా చంద్రబాబుపై అవినీతి మరక వేయడానికి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ చేసే ప్రయత్నాలన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా చంద్రబాబునాయుడి మీద ఏ విధమైన అవినీతి మరక లేకుండా బయటకు వస్తారని అన్నారు. న్యాయం జరగడంలో అలస్యం వుండొచ్చేమో గాని చివరకు న్యాయమే గెలుస్తుందని సంజీవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా అమ్మావారిని వేడుకున్నామని అమ్మవారి దయతో చంద్రబాబునాయుడు త్వరితగతిన మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తారని సంజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు నాయకులు ఆకులు రామకృష్ణ,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు మద్దతుగా విజయవాడలో ఇంటింటి ప్రచారం

- టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం 28వ రోజు ప్రజాశక్తినగర్‌లో టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మీతోనే మేము దేనికైనా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగహన కల్పించారు. ఈ అరాచక ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబును అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బాబుకు మద్దతుగా ఇంటింటికి చంద్రబాబు నాయుడు మద్దతుగా మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, 64 డివిజన్ ఇంచార్జ్ పలగాని శివ, ఎన్టీఆర్ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సూరవరపు నాగరాజు, ఎన్టీఆర్ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోరాడ రమణ, డివిజన్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తేళ్ల భవాని, గొర్ల కోటేశ్వరావు, కంకణాల బాబు, ఇప్పిలి మణి, బులుగూరు రాజేంద్రప్రసాద్ , గోల్డ్ షాప్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ మైనార్టీ నాయకుని పై కేసు నమోదు

- ఫలించని బూరగడ్డ కాగిత ప్రయత్నాలు
- హామీదుల్లా ను కోర్టుకు తరలించిన పోలీసులు

పెడన (చైతన్యరథం): పట్టణంలోని టీడీపీ మైనార్టీ నాయకుడు హమిదుల్లా పై పెడన పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. సోషల్ మీడియాలో వైసీపీ నాయకులు పై వైరల్ అవుతున్న పోస్టును హమీదుల్ల ఫార్వర్డ్ చేశాడు. ఈ అంశంపై పెడన పోలీస్ స్టేషన్ లో అతనిపై కేసు నమోదు చేసి శుక్రవారం నాడు కోర్టుకు హాజరు పరిచారు. అంతకుముందు పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు, ఇతర టీడీపీ నాయకులు బందరు రూరల్ సీఐ తో జరిపిన చర్చలు ఫలించలేదు. అనంతరం హామీదుల్లాను బందరు కోర్టుకు హాజరు పరిచారు.



## చంద్రబాబు అక్రమ అరెస్టును మైనారిటీలకు వివరిస్తున్న టీడీపీ నాయకులు



అనంతపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అనంతపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి అదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో.. టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు గురించి వివరిస్తూ వైయస్సార్సీపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూర్తంగా మా నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని మైనార్టీలకు వివరిస్తూ 10 డివిజన్ లోని మీనా మసీదు నందు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నారా చంద్రబాబునాయుడు తొందరగా జైలు నుండి కడిగిన ముత్యంలో బయటికి వస్తారని వారి ఆరోగ్యం బాగుండాలని ప్రతి ముస్లింలు అందరూ కలిసి రాబోయే రోజుల్లో ఈ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని తిరిగి తెలుగుదేశం పార్టీ మా నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షులు సాదిక్ వలి , నగర ప్రధాన కార్యదర్శి రఫిక్ అహ్మద్ , కుళ్లాయప్ప, వడ్డే మురళి పాల్గొన్నారు.

## చంద్రబాబు భద్రతపై ప్రభుత్వం ప్రకటన చేయాలి

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



**అమరావతి (చైతన్యరథం):** చంద్రబాబు అవినీతి చేశారని ప్రజలు తలకెక్కించుకుని గుర్తుపెట్టుకునేలా చేయడానికి జగన్ గ్యాంగ్ నానా తిప్పలు పడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చంద్రబాబు తప్పు చేశాడని ప్రజలెవరూ నమ్మడం లేదని, ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించటం కష్టమేనని సజ్జల అనడం ప్రజలకు అర్థమైందన్నారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా జగన్ రాజకీయ కక్షతో చంద్రబాబును అరెస్ట్ చేసి 44 రోజులుగా జైల్లో పెట్టడంతో, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని రాజకీయ పార్టీలు, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలంతా జగన్ పై ఆగ్రహంతో ఉన్నారని... జైలులో ఉన్న చంద్రబాబుకు తగిన భద్రతపై శ్రేణులు భయంతో ఉన్నారని అన్నారు. జైలులో చంద్రబాబుకు ప్రాణహాని ఉందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో ఒక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు భద్రతకు సంబంధించిన ప్రకటన చేయనంత వరకు ఆయన ప్రాణాలకు ముప్పు ఉన్నట్టే అని అన్నారు. సేవ్ చంద్రబాబు, సేవ్ డెమోక్రసీ అనే ఎజెండాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు రాష్ట్ర ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని ఆయన తెలిపారు.

# రాజకీయ కుట్రతోనే బాబుపై అక్రమకేసులు

**- మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజం**



**రాయదుర్గం (చైతన్యరథం):** తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడికి ప్రజల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక సీఎం. జగన్ రెడ్డి అక్రమ కేసుల్లో ఇరికించి జైలుపాలు చేశారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శుక్రవారం ఉదయం ఆయన రాయదుర్గం పట్టణంలోని 1వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన ప్రసంగించారు. సి.ఎం. జగన్ తన కక్షసాధింపు చర్యలతో రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశాడన్నారు. ప్రజల సమస్యల్ని చర్చించడానికి, వాటిని పరిష్కరించడానికి చంద్రబాబు ప్రజావేదికను నిర్మిస్తే, జగన్ రాజకీయ కుట్రతో ఆ వేదికను కూల్చడం దుర్మార్గమన్నారు. ప్రజావేదిక కూల్చడంతో మొదలైన జగన్ విధ్వంసకాండ నేడు తారాస్థాయికి చేరిందన్నారు. అరకొర సంక్షేమ పథకాలతో జగన్ ప్రచారార్భాటాలు మాత్రం జోరుగా చేసుకుంటున్నాడన్నారు. ఒకేసారి ఫించన్‌ను మూడు వేలు పెంచుతానని చెప్పి నేడు విడతల వారిగా పెంచుతూ ప్రజల్ని మభ్య పెడుతున్నాడన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు మూడింతలు పెంచి, ఏమి తినలేని, కొనలేని దుస్థితికి సామాన్య ప్రజలను వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఒకవైపు అప్రకటిత విద్యుత్ కోతలు మరో వైపు అధిక చార్జీలతో జగన్ ప్రజల్ని వేధిస్తున్నాడన్నారు. తప్పుడు కేసులో నలభై రోజులుగా రిమాండులో ఉన్న చంద్రబాబుపై ఒక్క సాక్ష్యాన్ని కూడా వైసిపి ప్రభుత్వం సంపాదించలేదన్నారు. జగన్ నేరపూరిత మనస్తత్వాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలకు తెరలేపినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం గ్యారెంటీ అన్నారు. చంద్రబాబు పాలనతోనే ఈ రాష్ట్ర భవిష్యత్తుకు, ప్రజానీకానికి గ్యారెంటీ లభిస్తుందని కాలవ శ్రీనివాసులు వివరించారు.

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని బన్నీ మహంకాళి అమ్మవారి ఆలయంలో కాలవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు త్వరగా విడుదల కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు సేవలందించే శక్తిని ఆయనకు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్ బుదూరు రామలక్ష్మమ్మ, బుదూరు తిప్పేస్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు గాజుల వెంకటేశులు, కడ్డిపూడి మహబూబ్ బాషా, మాజీ రాష్ట్ర చేనేత డైరెక్టర్ టంకశాల హనుమంతు, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, బిసి సెల్ పూజారి తిప్పయ్య, వై.వెంకటేశులు, మోపురి అశోక్, భలే శంకర్,ఏల్లప్ప,రావుత్ రాజశేఖర్, ఎస్సి సెల్ మల్లి,ప్రవీణ్ బట్టి తిప్పేస్వామి, భజంత్రీ కృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో ..

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**- మొదటి బ్యాచ్ లో శిక్షణ పూర్తిచేసుకున్న 60మంది మహిళలు**



**కందుకూరు (చైతన్యరథం):** మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమం స్ఫూర్తితో.... కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం నియోజకవర్గంలోని మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించేలా ఏర్పాట్లు చేశారు. మొదటి బ్యాచ్ కింద 60 మంది మహిళలకు రెండు నెలల పాటు శిక్షణ ఇప్పించేందుకు, ఆగస్టు 21వ తేదీన నాగేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో తరగతులు మొదలు పెట్టించారు. కాగా శుక్రవారంతో మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తయింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, మహిళలంతా నాగేశ్వరరావుని ఘనంగా సత్కరించారు. ఆయన చేత కేక్ కట్ చేయించి, ఉచితంగా శిక్షణ ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... మహిళలు స్వశక్తితో కుటుంబాన్ని పోషించుకుని, ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్న ఆలోచనతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మంగళగిరిలో లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమమే తనకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్ కు శిక్షణ పూర్తయిందని, ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. మహిళలకు మేలు జరిగేలా కార్యక్రమాలు నిర్వహించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధమని, ఆడపడుచులకు అన్నగా, అండగా నిలబడతానని తెలిపారు. కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని, మహిళలంతా పార్టీకి అండగా నిలవడంతో పాటు, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని నాగేశ్వరరావు కోరారు. శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ, తమకు నాగేశ్వరావు ఎంతో ఉపకారం చేశారని, ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత, తమ కాళ్ళ మీద తాము నిలబడతామన్న ధైర్యం వచ్చిందని ఆత్మవిశ్వాసంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, ట్రైనర్స్ లలిత, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపూడి లో వైసీపీ నుండి 100 మంది దళితుల కుటుంబాలు టీడీపీలో చేరిక

**- ఈ రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకర పాలనలో నష్టపోతున్న అన్ని వర్గాలు**

**జగ్గంపేట (చైతన్యరథం) :** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన 100 మంది దళితులు కుటుంబాలకు చెందిన బత్తుల రాజు, జెట్టి సింగర రావు, బత్తుల గంగయ్య, ఉల్లం కిట్టయ్య, ఉ ల్లం సూరిబాబు, బోడ విజయ్ కుమార్, ఆబోతు సుబ్బారావు, జాలెం వెంకటరమణ, జెట్టి రమణ, బత్తుల వీర్రాజు, బత్తుల సూరిబాబు, బండి విజయకుమార్, ఇజ్జిన రాంబాబు, తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి బత్తుల వెంకన్న అధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తూ చంద్రబాబు కి అండగా తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదవారికి కూడు, గుడ్డ, నీడ నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి సంక్షేమ ఫలాలు అందిస్తే తరువాత వచ్చిన చంద్రబాబు ఐటీ రంగాన్ని పరిచయం చేసి ప్రతి కుటుంబం నుంచి ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగం అందించి దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేసుకునే విధంగా రూపకల్పన చేస్తే ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఎక్కడ ఒక రోడ్డు కానీ ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు కానీ ఒక అభివృద్ధి పథకం కానీ ఏర్పాటు చేయలేదని ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే కోట్లాది రూపాయలు విలువచేసే ప్రజా వేదికను కూల్చివేసి పరిపాలన మొదలెట్టిన ఘనుడు జగన్ రెడ్డి అని నెహ్రూ అన్నారు. మీ అందరి సహకారంతో మళ్లీ నేను ప్రజా ప్రతినిధిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ఉప్పలపాటి బుల్లెబ్బులు, గనిశెట్టి సన్యాసిరావు, ముమ్మల దుర్గ, తదితరులు పాల్గొన్నారు.





## జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ పూర్తి అంధకారమే

**- గుంటూరు టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర**



**గుంటూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ పూర్తి అంధకారంలోకి వెళ్లిపోతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం గుంటూరు 39వ డివిజన్‌లోని గుజ్జనగుండ్ల సెంటర్ నుండి బాబుతో నేను మరియు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో 39వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ మీరాబి రుస్తుంబాబు మరియు డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భముగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి జగన్‌రెడ్డి మోసాలను ప్రజలకు వివరించారు. తొలుత డివిజన్‌లో నల్ల బెలూన్‌లు ఎగరవేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీగా హాజరయ్యారు. అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో పెట్టి ఆయనను వేధించడం సరైందికాదన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి పాలన ఎన్నడూ చూడలేదని, జగన్ పాలనను చూసి ప్రజలే ఛీదరించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే జగన్ పరిపాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని, వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. పన్నుల బాదుడు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీల పెంపుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, కాబట్టే విషయాన్ని పక్కదారి పట్టించడానికే చంద్రబాబును అక్రమ కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఇవే చివరి ఎన్నికలని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో
# సాగునీరు అందించలేని దద్దమ్మ జగన్

- మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): సకాలంలో వర్షాలు లేక, కాల్వల్లో నీరు సరిగా లేకపోవడంతో ఈ ఏడాది రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం రెడ్డిగూడెం మండలం నరుకుళ్ళ పాడులో రైతులు పార్టీ నేతలతో కలిసి నాగార్జున సాగర్ ఆయకట్టు కింద ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. పంటలను కాపాడాలంటూ నిరసన ప్రదర్శన చేపట్టారు. వర్షాభావ పరిస్థితులు తట్టుకునేలా రూపొందించిన పట్టిసీమను వైసీపీ ప్రభుత్వం ఒట్టిసీమ అంటూ హేళన చేశారని, నేడు అదే పట్టిసీమ ప్రభుత్వానికి దిక్కు అయిందని అన్నారు. నైరుతి రుతుపవన కాలంలో వర్షాలు పడి అక్టోబర్ ప్రారంభానికి జలాశయాలన్నీ నీళ్లతోళ్ల కళకళలాడాలి. ఈ ఏడాది కృష్ణాలో అసలు ప్రవాహాలే లేవు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలు నిండలేదు. ఉన్న నీటిని జులై ప్రారంభం వరకు తాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని కృష్ణా బోర్డు సమావేశంలో రెండు రాష్ట్రాలు నిర్ణయించాయి. ఆయకట్టులో సాగులేక అన్నదాత విలవిల్లాడుతున్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో 29.9 టీఎంసీలు, నాగార్జునసాగర్లో 29.487 టీఎంసీలు, పులిచింతలలో 29 టీఎంసీల నీళ్లే ఉన్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల నుంచి రోజుకు 8,500 క్యూసెక్కుల నీళ్లు ఎత్తిపోస్తారట.. 80 టీఎంసీలు ప్రకాశం బ్యారేజికి తీసుకొస్తారట.. ప్రత్యేక జలాశయం లేకుండా ఆ నీళ్లు తెచ్చి ఎక్కడ పెడతారు?" అంటూ నాడు జగన్ విమర్శించారు. కానీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలోనే ఈ ఏడాది గోదావరి నుంచి ఇంతవరకు 34 టీఎంసీల నీళ్లు తీసుకొచ్చారు. జగన్ సర్కారు ఏ జలాశయమూనిర్మించలేదు. మరి నీళ్లు ఎలా తీసుకురాగలిగారని దేవినేని ఉమా ప్రశ్నించారు. రైతుల కష్టాలు, నెర్లిచ్చిన భూములు అంటే ఏమిటో ఈ ప్రభుత్వానికి తెలియదని, ఇటువంటి ముఖ్యమంత్రి మనకు అవసరమా? అని ప్రశ్నించారు. అసమర్థ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మంత్రి జోగి రమేష్ లాంటి నాయకులు జిల్లాలోని వనరులు దోచుకోవడంలో చూపించే శ్రద్ధ రైతులపై పెట్టడం లేదన్నారు. వైసీపీ నాయకుల మట్టి దోపిడి వల్ల పొలాల్లోకి రావలసిన నీళ్లు రాకపోవడం వల్ల ఈ దౌర్భాగ్య పరిస్థితి వచ్చి పొలాలు నెర్లిచ్చాయన్నారు. వ్యవస్థలను అడ్డుపెట్టుకుని బతుకుతున్న జగన్ కు రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు.

## మేము సైతం బాబు కోసం

- తెలుగుయువత ఆధ్వర్యంలో పాదయాత్ర

నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక ఎన్జీవో కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి వినుకొండ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద ఉన్న, పల్నాడు జిల్లా టీడీపీ కార్యాలయం వరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై మేము సైతం బాబు కోసం అంటూ తెలుగుయువత ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎటువంటి ఆధారాలు చూపకుండా దాదాపు 42 రోజుల నుంచి అక్రమంగా అరెస్ట్ చేసి ఒక్క ఆధారం చూపలేక పోయిందన్నారు. చంద్రబాబును ఖండిస్తూ ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ ఎక్కడికక్కడ నిరసనలు చేపడుతూ సంఘీభావం తెలియజేస్తున్నారని అన్నారు. ఈ ముఖ్యమంత్రి జగన్ 16 నెలలు జైల్లో ఉంటే ఎక్కడ స్వయంగా ఒక్కరూ కూడా నిరసనలు చేయలేదన్నారు. బాబుని అక్రమంగా అరెస్ట్ చేసి, ఈ ముఖ్యమంత్రి జగన్ సునకానందం పొందుతు న్నారని, రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, అభివృద్ధి అనేది లేకుండా చేశాదని మండి పడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం..!

- వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొడదాం..
- మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మూర్తి

కరప,(చైతన్యరథం) : సైకో ప్రభుత్వంపై పోరాడి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం పాతర్లగడ్డ గ్రామంలో 'బాబుతో నేను" రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ చంద్రబాబుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, నిరంతరం ప్రజల కోసం పనిచేసే చంద్రబాబును అరెస్టు చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్న జగన్‌రెడ్డి పని అయిపోయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చేయడం చేతకాని జగన్ ప్రభుత్వం ప్రతిపక్షనేత చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపులు చేస్తోందన్నారు. ప్రభుత్వంపైన, జగన్‌పైనా విమర్శలు చేసిన వారిపై కేసులు పెట్టడం ఈ ప్రభుత్వం చేస్తున్న



పని అన్నారు. చంద్రబాబును అక్రమ కేసులతో జైల్లో ఉంచినంత మాత్రాన టీడీపీ విజయాన్ని ముఖ్యమంత్రి నిలువరించలేరన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించకుండా రాష్ట్రాన్ని ఎడారిగా మారుస్తున్నారన్నారు. ఏ గ్రామంలోకి వెళ్లినా, తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలు ప్రత్యక్షం అవుతున్నాయన్నారు. అందరికీ, ప్రభుత్వ పథకాలు అందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు అందరు చైతన్యవంతులై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి విజయం చేకూర్చాలని, చంద్రబాబును సీఎంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బుంగా సింహాద్రి, మట్టా ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆట్ల గోవిందరాజు, మాజీ సర్పంచ్ లు రెడ్డి వీర వెంకట సత్యనారాయణ ఓలేటి సూర్యనారాయణ పార్టీ నాయకులు, బత్తైన శీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలందరూ తిరగబడి...వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం !

- మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పిలుపు

కడప (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం చంద్రబాబునాయుడుపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమంగా అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టుపై ప్రజలందరూ తిరగబడి... వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ముందుకు రావాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కడప పార్లమెంట్, పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండలం, బిదినంచెర్ల పంచాయతీలో బాబుతో నేను - ప్రజావేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి చంద్రబాబును అక్రమ అరెస్టుపై క్షుణ్ణంగా వివరిస్తూ, కరపత్రాలు పంచి ప్రజానీకంతో మాట్లాడుతూ... సంఘీభావంగా ముందుకు కదిలి రావాలని గ్రామస్తులను కోరారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడు తూ... నేడు ఎవరి నోట విన్న చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారన్న విషయాన్ని పెద్ద



ఎత్తున చర్చించుకుంటున్నారన్నారు. ప్రజలే ఇది అక్రమ అరెస్టు అని బాహాటంగా చెబుతూ వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. సొంత వైసీపీ పార్టీ నాయకులే చంద్రబాబునాయుడుది అక్రమ అరెస్టు అని చెబుతున్నారు అన్నారు. నేడు ఏ గ్రామంలో చూసిన టీడీపీకి ఓటు వేస్తాం... చంద్రబాబునాయుడుని సీఎం చేస్తామంటూ ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారంటే... వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని స్పష్టంగా తెలుస్తోందన్నారు. మనమందరం ఏకమై చంద్రబాబును సీఎంగా గెలిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుదాం అంటూ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు కోసం రాజస్థాన్ లోని
# అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి హయాత్ బాబా అధ్వర్యంలో రాజస్థాన్‌లో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అజ్మీర్ దర్గాలో చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ బాబా మాట్లాడుతూ... దాదాపు 850 ఏళ్ల చరిత్ర కలిగిన మతసామరస్య వేదిక సూఫీ గురువు ఖాజా అజ్మీరి వారి దర్గాలు చక్రవర్తులు రాజులు వచ్చి తమ తమ కోరికలు తీర్చుకున్నట్టు చరిత్ర చెబుతోంది అన్నారు. చంద్రబాబు నిర్దోషిగా విడుదల కావాలని టీడీపీ కుటుంబ సభ్యులు చేసిన ఈ ప్రార్థన కూడా నెరవేరుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆరోగ్య పరంగా పూర్తిగా కోలుకోవాలని ప్రార్థించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎమ్మెల్యేలు గెలుపొందాలని, ఆంధ్ర రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కావాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. చంద్రబాబు కోసం ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న ఇతర రాష్ట్రాల భక్తులు కూడా ప్రార్థనలో పాల్గొనడం ప్రత్యేక విశేషమని అన్నారు.

# అభివృద్ధి ప్రదాతకు సంకెళ్లు వేసిన జగన్ రెడ్డి

- ఎంతో మంది యువతకు శిక్షణ ఇచ్చి అవకాశాలిచ్చింది చంద్రబాబే..
- మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత, విజనరీ లీడర్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి సంకెళ్లు వేసి జైల్లో నిర్బంధించిందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ శుక్రవారం 10వ డివిజన్ నందు పర్యటించి బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రలను అభివృద్ధి పథంలో నడిపించి, రాష్ట్ర ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి, యువత భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి... ఎంతో మంది యువతకు శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. చంద్రబాబుపై జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి సంకెళ్లు వేసి నిర్బంధించాదని, జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు... అరెస్టులపై పెట్టే దృష్టి రాష్ట్ర అభివృద్ధిపై సారించి ఉంటే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేదని, అక్రమ అరెస్టులు తప్ప వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజావేదికను కూల్చి విధ్వంసాలకు నాంది పలికిన జగన్‌రెడ్డి క్రూరపాలన నేడు చంద్రబాబు అరెస్టుతో పరాకాష్టకు చేరిందని, ప్రజల ఆశీస్సులతో వైసిపి ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు నుండి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయమని పేర్కొన్నారు.



## తృణమూల్ ఎంపీ మహువాపై ఆరోపణల ఎఫిడవిట్ అందింది: ఎథిక్స్ కమిటీ



న్యూఢిల్లీ: ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లక్ష్యంగా చేసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసు కున్నారని తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రీపైన ఆరోపణలు వచ్చాయి. ఈ డబ్బులను మరో వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని చెల్లించినట్లు ప్రచారం జరిగింది. తాను డబ్బులిచ్చినట్లు హీరానందని ఒక అఫడవిట్ కూడా ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ అఫడవిట్ తమ వద్దకు చేరిందని పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ వినోద్ సోంకార్ వెల్లడించారు.

ఈ ఆరోపణలు తీవ్రమైనవని, భాజపా ఎంపీ నిశికాంత్ దూబే చేసిన ఆరోపణలపై ఈనెల 26వ తేదీన విచారణ చేపడతామన్నారు. ఆరోజున ఆయన తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు చూపించాలని, మొదట దూబే రాసిన లేఖను, హీరానందని అఫడ విట్‌ను పరిశీలిస్తామని, ఆ తర్వాత మహువాను పిలిచి ప్రశ్నిస్తామని చెప్పారు. కాగా తాను ఎటువంటి విచారణకైనా సిద్ధమేనని మహువా తెలిపారు. అయితే ఆ లేఖ మీడియాకు ఎలా లీకయ్యిందనే విషయం ముందు తేల్చాలన్నారు. తనపై ముందుగా జరుగుతున్న విష ప్రచారా న్ని కూడా నిషేధించాలని కోరారు. కాగా హీరానందనిని భయపెట్టి ఖాళీ పేపర్‌పై అతని చేత సంతకం చేయించుకున్నారని మహువా ఆరోపించారు. అదానీ అంశంపై తాను మాట్లాడకుండా తనను లోక్‌సభ నుండి బహిష్కరించడమే భాజపా ఏకైక లక్ష్యమనని ఆమె ట్వీట్ చేశారు.

# ఇక నమో భారత్ రైళ్లు

## ఢిల్లీలో ప్రారంభించిన ప్రధాని మోడీ

ఢిల్లీ: ఢిల్లీ-ఘాజియాబాద్-మీరట్ ల మధ్య రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధాని మోదీ ఇవాళ ప్రారంభించారు. నమో భారత్ అని ఈ ట్రైన్ కి నామకరణం చేశారు. ప్రస్తుతం ఇది 17 కి.మీ.ల మేర సేవలు అందించనుండగా... నేడు ఇది అందుబాటులోకి వస్తుంది. దీన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ట్రైన్ లో ప్రయాణించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

ట్రైన్ ఇవాళ సహీబాబాద్ నుంచి దుహాయి మధ్య నడిచింది. ప్రధానితోపాటు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ ట్రైన్ లో కనీస టికెట్టు ధర రూ.20 ఉండగా, గరిష్ఠంగా రూ.100 ఉండనుంది. ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆర్ఆర్టీఎస్ కారిడార్ నిర్మాణానికి ముందడుగు పడింది. ఢిల్లీ - మీరట్ కారిడర్ 2025వ సంవత్సరంలో పూర్తయ్యే ఛాన్స్ ఉంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.30 వేల కోట్లు. నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అర్ఆర్టీఎస్ రైళ్లకు ర్యాపిడ్ ఎక్స్ అని పేరు పెట్టింది. ఈ ట్రైన్ గంటకు 180 కి.మీ.ల వేగంతో ప్రయాణిస్తుంది.

ఆర్ఆర్‌టీఎస్ రైళ్లను 'నమో భారత్'గా పిలుస్తామని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి మంత్రి హర్దీప్ సింగ్ పూరి గతంలోనే ప్రకటించారు. ఇది



అందుబాటులోకి వస్తే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మరో హై స్పీడ్ ట్రైన్ భారత రైల్వే చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ కారిడార్‌కు ప్రధాని మోదీ మార్చి 8, 2019న శంకుస్థాపన చేశారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ పెంచడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని అధికారులు చెప్పారు. ఇండియాలో ఇప్పటికే వందే భారత్ రూపంలో ప్రభుత్వం సెమీ హై స్పీడ్ రైళ్లను నడుపుతోంది.

# ప్రమాదంలో చంద్రయాన్-3 ప్రాజెక్ట్

బెంగళూర్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రాజెక్ట్ ప్రస్తుతం చంద్రుని ఉపరితలంపై నిద్రాణ స్థితిలో ఉన్న విషయం తెలిసిందే. 14 రోజుల పాటు చంద్రునిపై సమర్థవంతంగా ప్రయోగాలు చేపట్టిన తర్వాత విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను ఇస్రో శాస్త్రవేత్తలు స్లీప్ మోడ్‌లోకి పంపించారు. అయితే.. ఒక 'లూనార్ డే' (భూమిపై 14 రోజులతో సమానం) తర్వాత ఆ రెండింటినీ తిరిగి మేల్కొలిపేందుకు ఇస్రో ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి మేల్కోలేదు. ఇక తిరిగి మేల్కొంటాయని నమ్మకాలు కూడా లేకపోవడంతో.. ఇస్రో తన ప్రయత్నాలను విరమించుకుంది. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ డేంజర్ జోన్‌లో ఉన్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. చంద్రుని వెలుపల నుంచి దీనికి ప్రమాదం పొంచి ఉందని తెలిపింది. ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రుని ఉపరితలంపై 'మైక్రోమీటోరాయిడ్స్' (సూక్ష్మ ఉల్కలు) తరచూ దాడి చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రమాదం ల్యాండర్, రోవర్‌లకు పొంచి ఉందని ఇస్రో చెప్తోంది. ఈ సూక్ష్మ ఉల్కల దాడికి ఆ రెండూ దెబ్బతినే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇలాంటి సమస్యనే అపోలో అంతరిక్ష నౌకతో పాటు ఇతర మిషన్లు కూడా ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే శాస్త్రవేత్తలకు ఈ ప్రమాదం గురించి తెలిసింది. అయితే.. శాస్త్రవేత్తలు ఇంతకుమించి మరే ఇతర వివరాలు వెల్లడించలేదు. మరోవైపు.. మణిపాల్ సెంటర్ ఫర్ నేచురల్ సైన్సెస్ ప్రొఫెసర్, డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీకుమార్ చంద్రునిపై పరిస్థితుల గురించి మాట్లాడారు. చంద్రుని ఉపరితలంపై వాతావరణం లేదు కాబట్టి.. చంద్రయాన్-3కి చెందిన అంతరిక్ష నౌక తుప్పు పట్టే ప్రమాదం లేదన్నారు. ఏదిఏమైనా.. అక్కడ రాత్రి సమయం దీర్ఘకాలంగా ఉంటుంది కాబట్టి, ఆ శీతల ఉష్ణోగ్రతలు ఈ ప్రాజెక్ట్ దెబ్బతినే ఛాన్స్ ఉందన్నారు. అలాగే.. సూక్ష్మ ఉల్కల దాడి కూడా తీవ్ర ప్రభావం చూపించవచ్చని పేర్కొన్నారు. సూర్యుడి నుండి



నిరంతరం రేడియేషన్ బాంబులు విజృంభిస్తుంటాయని, ఇది కూడా కొంత నష్టం కలిగించవచ్చని చెప్పారు. అయితే.. ఈ ప్రాజెక్ట్ నిద్రాణ స్థితిలో ఉండటం, దాని చుట్టూ ఇతర డేటా అందుబాటులో లేకపోవడంతో.. అక్కడ ఏం జరుగుతుందన్నది తమకు స్పష్టంగా తెలియడం లేదని తెలిపారు. చంద్రుని ధూళి కూడా ల్యాండర్, రోవర్ ఉపరితలంపైకి చేరుకుంటుందని.. ఈ ధూళి పదార్థాలు ఫెవికాల్ తరహాలో అతుక్కుంటున్నాయని చెప్పారు. అపోలో మిషన్ల సమయంలో ఇలా జరిగిందని, అందుకే దీనిపై అవగాహన ఉందన్నారు. అపోలో వ్యోమగాములు చంద్రుని ఉపరితలంపై వదిలివేసిన చంద్రుని రిఫ్లెక్టోమీటర్‌లను కప్పి ఉంచే ధూళి పొరలు కనిపించాయని పేర్కొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికలపై ఈనెల 25న సమావేశం



న్యూఢిల్లీ: 'ఒక దేశం ఒకే ఎన్నికలు' పై విధివిధానాలను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ తదుపరి సమావేశం ఈనెల 25న జరుగనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన తొలి అధికారిక సమావేశం ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగింది. హోం మంత్రి అమిత్‌షా, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ పాల్ కూడా పాల్గొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి ఏకకాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను సమర్థిస్తూ వస్తున్నారు. ఏకకాలంలో అటు పార్లమెంటు, ఇటు రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు జరగడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని చెబుతున్నారు. ఒకదేశం ఒకే ఎన్నికల విధానంపై అధ్యయనానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి గత సెప్టెంబర్ 1న ప్రకటించారు.

కమిటీ అధ్యక్షుడిగా రామ్‌నాథ్ కోవింద్ నియమితులయ్యారు. హోం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి రాజ్యసభ మాజీ ఎంపీ గులాం నబీ ఆజాద్, మాజీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి.కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరవుతారు. గతంలో ఏకకాలంలో ఎన్నికలకు సాధ్యాసాధ్యాలను లా కమిషన్, నీతి ఆయోగ్, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చర్చించాయి. కాగా, కమిటీ నివేదిక వచ్చాక పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని, చర్చ జరుగుతుందని, నివేదిక పార్లమెంటుకు రాగానే దానిపై చర్చిస్తామని, అందువల్ల భయపడాల్సిన పనిలేదని ప్రహ్లాద్ జోషి వివరణ ఇచ్చారు.

# మణిపూర్‌లో పెద్ద ఎత్తున మందుగుండు, ఆయుధాలు స్వాధీనం

ఇంఫాల్: మణిపుర్ లో ఈ ఏడాది ప్రథమార్థంలో కుకీ, మైతేయి తెగల మధ్య జరిగిన హింస దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. అయితే ఈ ఘర్షణల్లో దుండగులు హింసకు పాల్పడటానికి వివిధ మార్గాల్లో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సమకూర్చుకున్నారు. ఇప్పుడి ప్పుడే ఆ ప్రాంతంలో హింస చల్లారుతున్న క్రమంలో భద్రతా బలగాలు 3 సర్చ్ ఆపరేషన్లు నిర్వహించి వెపన్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకు న్నాయి. స్వాధీనం చేసుకున్న వాటిలో 1085 బాంబులు, చాలా రకాల ఆయుధాలు ఉన్నాయి. వీటిని పోలీస్ స్టేషన్ల నుంచి లూటీ చేసినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. 14 ఇంప్రూవైజ్డ్ మోర్టార్లు, రాకెట్ లాంచర్లు, ఆరు రైఫిళ్లు, పిస్టళ్లు,




530 రకాల మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వీటిని శుక్రవారం మణిపుర్ పోలీసులకు అప్పగించారు. ఆర్మీ, మణిపూర్ పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, ఇండియా రిజర్వ్ బెటాలియన్ కూంబింగ్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

ఆయుధాలతో తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టం కలిగేలా దుండగులు దుశ్చర్యకు దిగారని అధికారులు తెలిపారు. మైతేయి, కుకీ తెగల మధ్య మే 3న హింస చెలరేగింది. రిజర్వేషన్ల విషయంలో చెలరేగిన ఈ హింస చిలికి చిలికి గాలి వానలా మారింది. దీంతో ఇరువర్గాల ప్రజలు పరస్పర దాడులకు దిగారు.

ఈ దాడుల్లో 175 మంది వరకు మరణించారు. సుమారు 50 వేల మంది పబ్లిక్ నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఓ తెగకు చెందిన మహిళలను పురుషుల గుంపు నగ్నంగా ఊరేగిస్తూ వారిపై అత్యాచారం చేసినందన్న ఆరోపణలు రావడం.. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ప్రధాని మోదీ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. అప్పటికే కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా మణిపూర్ పోలీసులు చర్యలు తీసుకున్నారు.

# భారత్‌లోని కెనడా ప్రజలు అప్రమత్తంగా ఉండండి..

భారత్‌లోని కెనడా ప్రజలు అప్రమత్తంగా ఉండండి.. అడ్వైజరీ జారీ చేసిన ట్రూడో ప్రభుత్వం భారత్‌లో పర్యటిస్తున్న తమ దేశ పౌరులకు కెనడా కీలక హెచ్చరికలు చేసింది. భారత్‌లోని పలు నగరాల్లో ఉన్న కెనడా వాసులు అప్రమత్తంగా ఉండాలని అడ్వైజరీ జారీ చేసింది.

కెనడా, భారతదేశం మధ్య కొనసాగుతున్న దౌత్య వివాదాల మధ్య, కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ, ఖలిస్తానీ అనుకూల హత్యపై న్యూఢిల్లీతో దౌత్యపరమైన విభేదాల నేపథ్యంలో ఒట్టావా తన 41 మంది దౌత్యవేత్తలను ఖాళీ చేయడంతో భారతదేశంలో వీసా ప్రాసెసింగ్ "అనివార్యంగా ప్రభావితమవుతుంది" అని అన్నారు. హార్డ్ లైనర్ హర్దీప్ సింగ్ నిజ్జర్. కెనడా భారత్లో నియమించిన దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించాలని భారతదేశం కోరడమే మందగమనానికి కారణమని మిల్లర్ గురువారం ధృవీకరించారు.

విస్తరణను కొనసాగిస్తూ, బెంగళూరు, చండీగఢ్, ముంబైలలో వీసా మరియు వ్యక్తిగత కాన్సులర్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఇమ్మిగ్రేషన్, శరణార్థులు, పౌరసత్వ కెనడా (IRCC) ప్రకటించింది, భారతదేశానికి చెందిన వీసా దరఖాస్తుదారులు రాబోయే కొద్ది రోజుల్లో ప్రాసెసింగ్ సమయాల్లో అలస్యం కావచ్చు. నెలల. అయితే న్యూ ఢిల్లీలోని కెనడా హైకమిషన్లో వ్యక్తిగతంగా కాన్సులర్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. దౌత్యపరమైన ఉనికిలో సమానత్వం కావాలని భారతదేశం చెప్పిన తర్వాత ఇది జరిగింది, కెనడా ఇక నుండి 21 మంది కెనడియన్ దౌత్యవేత్తలు, డిపెండెంట్లను మాత్రమే భారతదేశంలో పోస్ట్ చేయనున్నట్లు తెలిపింది. విదేశాంగ మంత్రి మెలానీ జోలీతో కలిసి గురువారం ఒట్టావాలో విలేకరుల సమావేశంలో ప్రసంగించిన మిల్లర్, కెనడాకు రావాలనుకునే భారతీయులకు ఈ చర్య నెమ్మదిగా వీసా ప్రక్రియకు దారితీస్తుందని అన్నారు. "భారత ప్రభుత్వం తీసుకున్న ఈ ఆమోదయోగ్యం కాని, ఏకపక్ష నిర్ణయం వల్ల ప్రాసెసింగ్ సమయాలు అనివార్యంగా ప్రభావితమవుతాయి, అయితే కెనడాకు రావాలని చూస్తున్న వ్యక్తులపై ప్రభావాన్ని తగ్గించడానికి మేము కృషి చేస్తాము" అని ఆయన చెప్పారు.




మిల్లర్ వ్యాఖ్యల తర్వాత, ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్, సిటిజన్ షిప్ కెనడా భారత్‌లో తమ సిబ్బందిని 27 నుండి కేవలం ఐదుకు తగ్గిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేసింది. అయితే, మిల్లర్, తక్కువ సంఖ్యలో ఉన్న సిబ్బంది స్వల్పకాలిక పరిణామాలను కలిగి ఉంటారని, కెనడా అన్ని తాత్కాలిక, శాశ్వత నివాస దరఖాస్తులను ఆమోదించడం, ప్రాసెస్ చేయడం కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు.

అక్టోబర్ 19న భారతదేశం కోసం కెనడా తన తాజా ప్రయాణ సలహాలో, "కెనడా, భారతదేశంలో ఇటీవలి పరిణామాల నేపథ్యంలో సంప్రదాయ మీడియా, సోషల్ మీడియాలో కెనడా పట్ల నిరసనలు, కొంత ప్రతికూల భావాలు ఉన్నాయి" అని కెనడా పేర్కొంది.

కెనడా భారతీయులు ఎక్కువగా చేరుకునే గమ్యస్థానంగా రెండవ స్థానంలో ఉందని న్యూఢిల్లీ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక డేటాను విడుదల చేసింది. MEA డేటా ఇంకా 1.6 లక్షల మంది భారతీయులు కెనడియన్ పౌరులుగా మారడానికి తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని సూచిస్తుంది. ప్రతి సంవత్సరం, కనీసం ఒక లక్ష మంది భారతీయులు, ఎక్కువ కాకపోయినా, కెనడియన్ వీసా కోసం దరఖాస్తు చేస్తారు, అది ఉన్నత విద్య, ఉద్యోగాలు లేదా శాశ్వత నివాసం. కెనడాలోని ప్రముఖ సిక్కు కార్యకర్త హర్దీప్ సింగ్ నిజ్జర్ను భారతదేశం హత్య చేసిందని కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ఆరోపించడంతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు సెప్టెంబర్ 18న ప్రారంభమయ్యాయి. సబర్బన్ వాంకోవర్లో జరిగిన నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉందని కెనడా ఆరోపించింది. వేర్పాటువాదులకు కెనడా ఆశ్రయం ఇస్తోందని, ఆరోపణకు నిరసనగా దౌత్యపరమైన చర్యలు తీసుకుంటోందని ఆరోపిస్తూ భారత్ ప్రమేయాన్ని నిరాకరిస్తోంది.

## గాజాలో చర్చిపై ఇజ్రాయెల్ బాంబుల దాడి



చివరకు ప్రాచీన చర్చిని కూడా ఇజ్రాయెల్ వదల్లేదు. దాదాపు 1200 ఏళ్ల క్రితం నిర్మించిన గాజాలోని గ్రీక్ అర్థోడాక్స్ సెయింట్ పోర్ఫిరియస్ చర్చిపై ఇజ్రాయెల్ ఆర్మీ బాంబులు జారవిడిచింది. గతంలో ఎన్నో యుద్ధాలు జరిగినప్పుడు ప్రజలు మతాలకు అతీతంగా ఈ చర్చిలోకి వచ్చి దాక్కునేవారు. ఇప్పుడు ఏకంగా ఈ చర్చిపైనే అకస్మాత్తుగా బాంబుల వర్షం కురవడంతో.. డజన్ల కొద్దీ ప్రజలు తీవ్ర గాయాలపాలయ్యారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. మరెంతో మంది చర్చి శిథిలాల కింద చిక్కుకుపోయారు.

గాజా ప్రజలు ఇజ్రాయెల్ వైమానిక దాడుల నుంచి ప్రాణాలను రక్షించుకునేందుకు అస్పత్రులు, చర్చిలలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే వాటిపైనా దాడులు జరుగుతుండటంతో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవిస్తున్నారు. ఈ దాడిపై స్పందించిన ఇజ్రాయెల్.. అది హమాస్ చేసిన పనే అయి ఉండొచ్చని వ్యాఖ్యానించింది. గాజా స్ట్రిప్ లోని ప్రజలను హమాస్ మానవ కవచాలుగా వాడుకుంటోందని ఆరోపించింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో గాజా స్ట్రిప్లో దాదాపు 3,785 మంది పాలస్తీనియన్లను చనిపోయారు. వారిలో ఎక్కువ మంది సాధారణ పౌరులే.

## అమెరికాలో మేయర్ రాజీనామా చేయాలంటూ బెదిరింపులు



మేయర్ పదవికి వెంటనే రాజీనామా చేయకుంటే తనను, తన కుటుంబాన్ని చంపేస్తామంటూ బెదిరింపు లేఖలు వస్తున్నాయని అమెరికన్ సిక్కు నేత రవీందర్ ఎస్ భల్లా మీడియాకు తెలిపారు. న్యూజెర్సీ రాష్ట్రంలోని హెూబోకెన్ సిటీ మేయర్‌గా 2017లో తొలిసారి ఎన్నికైన భల్లా అమెరికాలోనే తొలి సిక్కు మేయర్‌గా రికార్డు సృష్టించారు. ఆ తర్వాత 2021లోనూ ఆయన మరోసారి మేయర్‌గా ఎన్నికయ్యారు. అయితే, ఇటీవల గుర్తుతెలియని వ్యక్తుల నుంచి తనకు బెదిరింపు లేఖలు వస్తున్నాయని భల్లా ఆరోపించారు. వెంటనే మేయర్ పదవికి రాజీనామా చేయాలని ఆ లేఖలలో డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు తనకు మూడు లేఖలు అందాయని వివరించారు. 'మేయర్‌గా ఎన్నికైంది నేను.. అధికార బాధ్యతలు చూసేది, నిర్ణయాలు తీసుకునేది కూడా నేనే. మధ్యలో నా భార్యాపిల్లలు ఏం చేశారు? వారిని చంపుతానని బెదిరించడమేంటి?' అంటూ భల్లా మీడియాతో వాపోయారు.

## హమాస్, రష్యా అజెండా ఒక్కటే

### అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు

హమాస్, రష్యా రెండు ఒక్కటేనని, హమాస్, రష్యాను ఎన్నటికీ గెలవనివ్వబోమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తోంది. ఈ ఇరు దేశాలకు మద్దతు ప్రకటిస్తున్న దేశాలు కూడా ఇక్కడి పరిస్థితులను చూసి ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఈ యుద్ధంలో పిట్టల్లా రాలి పోతున్న ఎంతో మంది చిన్నారులను చూసి ప్రపంచం గుండె తరుక్కుపోతోంది. ఈ క్రమంలో ఇటీవల ఇజ్రాయెల్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ పర్యటించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో సమావేశమై.. మద్దతు ప్రకటిస్తూనే.. మరోవైపు గాజాకు మానవతా దృక్పథంతో ఆర్థిక



సాయాన్ని ప్రకటించారు. ఈ ఇరు దేశాల యుద్ధం సమయంలో బైడెన్ రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్, రష్యా రెండూ ఒకటేనని వ్యాఖ్యానించారు. తమ దేశాలను కాపాడుకునేందుకు యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌కు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మరోసారి స్పష్టం చేశారు బైడెన్. గురువారం రాత్రి ప్రజలనుద్దేశిస్తూ ప్రసంగించిన బైడెన్.. హమాస్, రష్యాపై విరుచుకుపడ్డారు. హమాస్, రష్యా వేర్వేరు విధాలుగా బెదిరింపులకు పాల్పడుతున్నా.. పొరుగున ఉన్న ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నాశనం చేయడమనే ఒకే లక్ష్యాన్ని కలిగి ఉన్నారని విరుచుకుపడ్డారు. ఇలాంటి దేశాల దురాక్రమణలు కొనసాగేందుకు అనుమతిస్తే.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ఆ ఘర్షణలు వ్యాపిస్తాయని.. అందుకే తాము బాధిత దేశాలకు మద్దతిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## ఒక్క రోజులోనే రూ.13లక్షల కోట్లు కోల్పోయిన మస్క్..

ఎలాన్ మస్క్‌కి ఊహించని షాక్ తగిలింది. ప్రపంచ కుబేరుడు, ట్విట్టర్ అధినేత, ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా అధినేత.. భారీ షక్ ఎదురైంది. కేవలం ఒక రోజులోనే అయన ఏకంగా 16.1 బిలియన్ డాలర్ల మేర ఆయన నష్టాన్ని చవిచూశారు. భారతీయ కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ.13 లక్షల కోట్ల మేర సంపదను కోల్పోయారు. 209.6 బిలియన్ డాలర్లతో ప్రపంచ సంపన్నుల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్న వ్యక్తి ఎలాన్ మస్క్, అయితే మూడో త్రైమాసిక ఫలితాల్లో టెస్లా కంపెనీ ఆశించిన మేర రాణించలేకపోవడంతో కంపెనీ శషర్



వాల్యూ పడిపోయింది. కార్ల విక్రయాలు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కంపెనీ షేర్ల విక్రయానికి ఇన్వెస్టర్లు మొగ్గుచూపారు. ఫలితంగా 9.3 శాతం మేర షేర్లు పతనమయ్యాయి. ఈ ప్రభావం ఎలాన్ మస్క్ వ్యక్తిగత సంపదపై గట్టిగానే ప్రభావం చూపింది. దాంతో ఆయన 16.1 బిలియన్ డాలర్ల మేర నష్టపోవాల్సి వచ్చింది. కాగా ఎలాన్ మస్క్ సంపదలో టెస్లా వాటా దాదాపు 13 శాతంగా ఉందని రిపోర్టులు చెబుతున్నాయి. గురువారం భారీ నష్టాన్ని చవిచూసినప్పటికీ మస్క్ సంపన్నుల జాబితాలో అగ్ర స్థానంలో కనసాగుతూనే ఉన్నారు.

## గాజా సరిహద్దులో.. సిద్ధంగా ఇజ్రాయెల్ దళాలు..!

గాజాలోని హమాస్ స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఇందుకోసం గాజా బార్డర్‌లో దాదాపు 3.50లక్షల మంది ఇజ్రాయెల్ సైనికులు రెడీగా ఉన్నారు. బ్రిటన్, అమెరికాలు ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. ఇవాళ ఉదయాన్నే గాజా బార్డర్‌కు ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి యోవ్ గలాంట్ వెళ్లారు. ఈ సందర్భంగా సైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గాజాపై భూమార్గంలో దండయాత్రకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే దీనిపై దీనిపై అదేశాలను జారీ చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి వెల్లడించారు. ఇప్పటిదాకా గాజాను బార్డర్ నుంచి చూశాం. త్వరలోనే దాన్ని లోపలి నుంచి చూస్తాం అని ఆయన ఇజ్రాయెలీ సైనికులకు చెప్పారు. గత రెండు వారాలుగా ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం జరుగుతోంది. ఈ తరుణంలో రక్షణ మంత్రి చేసిన ఈ కీలక ప్రకటనతో యుద్ధం ఇప్పట్లో ముగియకపో వచ్చనే సంకేతాలు వెలువడ్డాయి. మరోవైపు ఇజ్రాయెల్ సరిహద్దు గ్రామాల పైకి లెబనాన్ వైపు నుంచి ఇరాన్ సమర్థిత మిలిటెంట్ గ్రూప్ హిజ్బుల్లా కూడా దాడులు చేస్తోంది. ఇక యెమెన్ లోని హౌతి ఉగ్రవాదులు ఇజ్రా



యెల్ సముద్ర తీరంలోని అమెరికా యుద్ధ నౌకలపైకి మిస్సైళ్లు వేస్తున్నారు. ఒకవేళ గాజాలోకి ఇజ్రాయెల్ ఎంటరైతే.. యుద్ధం మరింత విస్తరించి బహుముఖ పోరుకు దారితీసే ముప్పు ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. కాగా, ప్రస్తుతం జోర్డాన్ రాజు అబ్దుల్లా II, ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రెస్ ఈజిప్ట్ పర్యటనలో ఉన్నారు. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఘోరంగా దెబ్బతిన్న గాజాలోకి మానవతా సహాయాన్ని పంపేందుకు ఎలాంటి మార్గాన్ని అనుసరించాలనే దానిపై వారు చర్చిస్తున్నారు.